


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 18, పేజీలు - 08

ఆదివారం, మే 12, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## కోట్ల విలువైన సరుకు

- గోవా టూ వైజాగ్ వయా తెలంగాణ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు కీలక ఘట్టానికి చేరుకున్నాయి. ప్రచార పర్వం ముగియటంతో, రాజకీయ నేతల ప్రలోభాల పర్వానికి తెర తీయనున్నారు. దీంతో పోలీసులు భద్రత కట్టుదిట్టం చేశారు. మరోవైపు ప్రలోభాల పర్వానికి కావాల్సిన సరంజామా మొత్తాన్ని రాజకీయ నేతలు సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తోంది. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు గోవా సరుకును సరఫరా చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఆయా ప్రాంతాలకు డబ్బు సంచులు, మద్యం సీసాలు తరలించగా ఆలస్యంగా తరలిస్తున్న సరుకును పోలీసులు ఎక్కడికక్కడా స్వాధీనం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే గోవా నుంచి ఏపీలోని విశాఖపట్నానికి తరలిస్తున్న మద్యాన్ని తెలంగాణ పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టేసుకున్నారు. గోవా నుంచి అక్రమంగా తరలిస్తున్న నాన్ డ్యూటి పెయిడ్ మద్యాన్ని తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, పోలీసులు పట్టుకున్నారు.

6లో ▶

## హైదరాబాద్ టు ఏపీ

# వరుస కట్టిన ఓటర్లు

- హైదరాబాద్‌లో అత్యల్ప ఓటింగ్ తప్పదా?





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సాధారణంగా సంక్రాంతి సీజన్ వస్తే బస్సు, రైళ్లు కిటకిటలాడిపోతూంటాయి. హైదరాబాద్ నుంచి ఏపీకి కొన్ని వందల ప్రత్యేక బస్సులు పెట్టినా కొరత తీరదు. కానీ ఇప్పుడు ఓట్ల పండుగకు ఏపీ ప్రజలు హైదరాబాద్ నుంచి అంతే వెళ్తున్నారు. ఉపాధి కోసం వచ్చి ఇక్కడే స్థిరపడిపోయినా చాలా మంది తమ ఓటు హక్కును ఏపీలోనే ఉంచుకుంటున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ లో ఓటు వేసినా రాష్ట్రం విడిపోయిన తర్వాత చాలా మంది ఏపీలోనే ఓటు ఉంచుకున్నారు. అయితే డబుల్ ఓట్లు తక్కువేమీ లేవన్న అంచనాలు ఉన్నాయి. అందుకే ఇప్పుడు ఏపీకి వెళ్తున్న ఓటర్లతో హైదరాబాద్‌లో ఓటింగ్ శాతం తగ్గిపోతుందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

### ఏపీలో హైవోల్టేజ్ అసెంబ్లీ ఎన్నికలు

సాధారణంగా అసెంబ్లీ ఎన్నికలు జరిగితే ఎక్కువ మంది ప్రజలు ఓటు వేయడానికి సొంతూళ్లకు వెళ్తారు. పార్లమెంట్ ఎన్నికలపై అంత ఆసక్తి చూపించరు. ఈ సారి ఏపీలో హై వోల్టేజ్ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. రాజకీయ పార్టీల నేతలు తమ తమ నియోజకవర్గాల ఓటర్లు ఎక్కడెక్కడ ఉన్నారో వెదుక్కుని మరీ చార్జీలు ఇచ్చి ఓటుకు ఇంత అని చెప్పి మరీ పిలిపించుకుంటున్నారు. వారితో పాటు ఇక స్వచ్ఛందంగా ఓటు వేయాలనుకుని బయులదేరే వారి సంఖ్య తక్కువేమీ లేదు. రాజకీయ పార్టీలపై అభిమానం తెలంగాణలో స్థిరపడినప్పటికీ మాతృభూమిలో మంచి ప్రభుత్వం

6లో ▶

## తరవాతి ప్రధాని

# అమిత్ షాయే

- కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** నరేంద్ర మోదీ వరుసగా రెండుసార్లు బీజేపీని కేంద్రంలో అధికారంలోకి తీసుకువచ్చిన నేత. విజయవంతంగా ప్రధానమంత్రిగా 10 ఏళ్ల కాలం పూర్తి చేసుకుంటున్నారు. ఇక తాజాగా మరోసారి ఎన్నికలు జరుగుతున్నాయి. ఒకవేళ ఈసారి కూడా కేంద్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే ప్రధానిగా నరేంద్ర మోదీనే ఉండే ఛాన్స్ ఉంది. అయితే బీజేపీలో ఎప్పటినుంచో ఒక సిద్ధాంతం ఉంది. 75 ఏళ్లు దాటిన ఏ నాయకుడు కూడా బీజేపీలో ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకోవాల్సిందే. అయితే నరేంద్ర మోదీకి వచ్చే ఏడాదితో 75 ఏళ్లు పూర్తి కానున్నాయి. ఈ క్రమంలోనే బీజేపీ సంప్రదాయం ప్రకారం నరేంద్ర మోదీ ప్రధానమంత్రి పదవి నుంచి తప్పుకుంటారా అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని పదవిని నరేంద్ర మోదీ వదులుకుంటే ఆ స్థానాన్ని కేంద్ర హోం శాఖ మంత్రి, బీజేపీలో

6లో ▶

## వంగా గీతను గెలిపిస్తే

# డిప్యూటీ సీఎం

- పిఠాపురంలో జగన్ హామీ



**పిఠాపురం (ప్రశ్న న్యూస్)** వంగా గీతను గెలిపిస్తే డిప్యూటీ సీఎంని చేస్తానని సీఎం జగన్ పిఠాపురం ప్రజలకు హామీ ఇచ్చారు. పవన్ కల్యాణ్ గెలిస్తే పిఠాపురంలో ఉండరన్నారు. దత్తపుత్రుడికి ఓటు వేయకండి దత్తపుత్రుడికి ఓటేస్తే ఇక్కడే ఉంటాడా? హైదరాబాద్ వెళ్తాడా? అని ప్రశ్నించారు. పవన్ తన చివరి ప్రచారసభను పిఠాపురంలో నిర్వహించారు. గాజువాక, భీమవరం అయిపోయింది ఇప్పుడు పిఠాపురం అంటున్నారని విమర్శించారు.


### టీడీపీ మేనిఫెస్టోను అమలు చేయలేరు

టీడీపీ మేనిఫెస్టోపైనా జగన్ విమర్శలు

6లో ▶

## తెలుగు రాష్ట్రాల్లో మూగబోయిన మైకులు

- మొదలైన నిశ్శబ్ద యుద్ధం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఎన్నికల ప్రచారం ముగిసింది. దేశ వ్యాప్తంగా మొత్తం 10 రాష్ట్రాల్లో 96 నియోజకవర్గాల్లో నాలుగో దశలో ఎన్నికలు జరగనున్న చోట ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం 6 గంటలకు ముగిసింది. పార్టీల ప్రచార జోరు ముగిసి మైకులు మూగబోయాయి. మే 13న ఆంధ్రప్రదేశ్ లో 175 అసెంబ్లీ స్థానాలతో పాటు 25 లోక్ సభ స్థానాలకు, తెలంగాణలోని 17 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకోసం కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, వైఎస్సార్

6లో ▶

## జగన్, పెద్దిరెడ్డి మింగింది

# మొత్తం కక్కిస్తాం

- రోజులు దగ్గరపడ్డాయంటూ చంద్రబాబు ఫైర్



**చిత్తూరు (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ గురించి అందరూ గొప్పగా చెప్పుకోవాలని, ఇక్కడి ప్రజలు అందరూ సుఖంగా ఉండాలని, అందుకే టీడీపీ, జనసేన, బీజేపీకి కూటమికి ఓట్లు వెయ్యాలని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు మనవి చేశారు. జగన్ ప్రభుత్వం మీద రగిలిపోతన్న ప్రజల్లో తిరుగుబాటు మొదలైయ్యిందని, ఆంధ్రప్రదేశ్ లో కచ్చితంగా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని చంద్రబాబు అన్నారు. ఎన్నికల ప్రచారంలో చివరి రోజు అయిన శనివారం చిత్తూరు నగరంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడిన మాజీ సీఎం చంద్రబాబు నాయుడు వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో

6లో ▶

## షర్మిలకు మద్దతు ప్రకటించిన

# విజయమ్మ



**కడప (ప్రశ్న న్యూస్)** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల లోక్ సభ ఎన్నికల్లో కడప ఎంపీ స్థానం నుంచి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, షర్మిల గెలుపు కోసం ఆమె తల్లి వైఎస్ విజయమ్మ కడప లోక్ సభ నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి ప్రత్యేక సందేశం వెలువరించారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న విజయమ్మ ఈ మేరకు ఓ వీడియో వెలువరించారు. వైఎస్ ను అభిమానించేవారికి, ఆయనను ప్రేమించేవారికి, యావత్ కడప లోక్ సభ నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక నమస్కారాలు. రాజశేఖర్ రెడ్డి గారిని మీరు ఏ విధంగా అక్కునచేర్చుకున్నారో, ఏవిధంగా నిలబెట్టారో, ఆవిధంగానే ఆయన కూడా ఊపిరి ఉన్నంతవరకు మీ కోసం

6లో ▶

## మోదీ, అమిత్ షా ఏమైనా

# ప్రకటిస్తారని భావించా

- అలా ఏమీ లేదన్న రేవంత్ రెడ్డి

- తెలంగాణలో పటాన్‌చెరు వరకు మెట్రో, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, ఐటీఐఆర్ ప్రకటిస్తారనుకున్నానన్న సీఎం
- అంబేడ్కర్ ఇచ్చిన అవకాశాన్ని రద్దు చేయాలని బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపణ
- చట్టసభల్లో మన గళం వినిపించాలంటే కాంగ్రెస్ గెలవాలన్న సీఎం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ లోక్ సభ ఎన్నికల ప్రచారం చివరిరోజు సీఎం రేవంత్ రెడ్డి పలు చోట్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారం చేశారు. మొదట మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా రోడ్ షోలో పాల్గొన్నారు. అనంతరం వికారాబాద్ జిల్లా తాండూరులో ప్రియాంక గాంధీతో పాటు భారీ బహిరంగ సభలో పాల్గొని చేవెళ్ల ఎంపీ అభ్యర్థిని గెలిపించి పార్లమెంట్ కు పంపించాలని కోరారు. మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా రేవంత్ రెడ్డి శనివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. నీలం మధుకు మద్దతుగా పటాన్ చెరులో నిర్వహించిన కార్నర్ షోలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. పటాన్ చెరు మినీ ఇండియా లాంటిదని, ఎన్నో రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చి నివసిస్తున్నారని చెప్పారు. బీజేపీది విభజించు, పాలించు సిద్ధాంతం అని, అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ కు ఓటు వేయాలని కోరారు. హిందూ, ముస్లింల మధ్య చిచ్చు రాజేసి రాజకీయాలు చేసి, బీజేపీ సీట్లు నెగ్గే ప్రయత్నం చేస్తుందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. పటాన్

6లో ▶

## రాజకీయంగా ఒత్తిడి తీసుకు రావడానికే అరెస్టులు

- అందుకే నా కూతురు కవితను, కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారు
- అరెస్టులకు భయపడేది లేదని, కవిత కడిగిన ముత్యంలా బయటకు వస్తుందని ధీమా
- ఫోన్ ట్యాపింగ్‌తో ముఖ్యమంత్రికి ఏం సంబంధమని ప్రశ్న



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాజకీయంగా ఒత్తిడి తీసుకు రావడానికే తన కూతురు కవితను, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తమ ప్రభుత్వాన్ని పడగొట్టాలని భావించారని అప్పుడు బీఎల్ సంతోష్‌ను అరెస్ట్ చేయాలని పోలీసులు ఢిల్లీ కూడా వెళ్లారన్నారు. తమపై మోదీకి ఈ కోపం ఉందన్నారు. నా కూతురు అనే రాజకీయ కక్షతోనే మోదీ కవితను అరెస్ట్ చేశారని ఆరోపించారు. మోదీకి కంటిలో నలుసులా మారింది తాను, కేజ్రీవాల్ అన్నారు. అందుకే తమపై కక్ష గట్టారని వ్యాఖ్యానించారు. తన కూతురు బతుకమ్మ ఆడిందని, ఉద్యమం చేసిందన్నారు. విదేశాల్లో మంచి జీవితాన్ని వదులుకొని వచ్చిందని పేర్కొన్నారు. ఆమె నిర్దోషి అన్నారు. ఇలాంటి అరెస్టులకు తాము భయపడేది లేదని కవిత కడిగిన ముత్యంలా బయటకు వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై

6లో ▶

## అధికారం కోసం ఎంతకైనా తెగిస్తారు

- కేసీఆర్ మాదిరి రేవంత్ రెడ్డి ప్రమాదకారి



6లో ▶

## వైఎస్సార్ పాదయాత్ర నాకు ఆదర్శం,

# చెల్లి షర్మిలను గెలిపించండి

- కడప సభలో రాహుల్ గాంధీ

**కడప (ప్రశ్న న్యూస్)** రాజకీయాల్లో కుటుంబ సంబంధాలు ఉంటాయని, తన తండ్రి రాజీవ్ గాంధీకి సోదరుడు వైఎస్సార్ అని ఈ బంధం చాలా ఏళ్ళ నుంచే ఉందన్నారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. సిబిఐ ఛార్జ్ షీట్ లో కాంగ్రెస్ పార్టీ వైఎస్సార్ పేరును చేర్చలేదని స్పష్టం చేశారు. కడపలో నిర్వహించిన కాంగ్రెస్ భారీ బహిరంగ సభలో రాహుల్ పాల్గొని

6లో ▶



## మంథని అంబేద్కర్ చౌక్ లోని కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్లో గడ్డం వంశీ కోసం శ్రీధర్ బాబు మాట్లాడుతూ



**మంథని ( ప్రశ్న న్యూస్)** పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని మంథని అంబేద్కర్ చౌక్ లో కార్నర్ మీటింగ్లో ఆయిలి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గడ్డం వంశీ మాట్లాడుతూ మా తాత వెంకటస్వామి ఆయన అడుగుజాడల్లోనే నడుస్తూ ఆయనను ఎలా ఆదరించారో నన్ను కూడా అలా ఆదరిస్తారని మా నాన్న ఆశీర్వాదంతో పెద్ద పెల్లి లోకసభ పార్లమెంటు పరిధిని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని మీకందరికీ అందుబాటులో ఉంటానని శ్రీధర్ బాబు ఆశీర్వాదం మేరకే మీ కనుసనల్లో పనిచేస్తానని ఈ ఏరియాకు చదువుకున్న యువత ఎక్కువగా ఉందని వారికి కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించే ఏర్పాటు చేస్తానని మీ అమూల్యమైన ఓటు నాకు చేతి గుర్తుపై 13వ తారీఖున వేసి నన్ను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని గడ్డం వంశీ ఓటర్లను కోరినాడు. అదేవిధంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ మీరు గడ్డం వంశి కి ఓటు వేస్తే నా బాధ్యత మరింత పెరుగుతుందని. మీకు పని చేసే అవకాశం కలిసి వస్తుందని అన్నారు . మహిళలందరికీ 500 కు గ్యాస్ కనెక్షన్ ఇచ్చామని. ప్రతి ఇంటికి200 యూనిట్ల కరెంట్ బిల్లు ఫ్రీ కూడా ఇచ్చామని మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కార్యక్రమం ఏర్పాటు చేసినామని. జూన్ తర్వాత ఇందిరమ్మ ఇళ్లతో ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని వారికి అందరికీ ఇల్లు కట్టుకునే అవకాశం కల్పిస్తామని .ప్రతి మహిళకు 2500 రూపాయలు అకౌంట్ లోకి వేస్తామని .కాంగ్రెస్ పెట్టిన ఆరు గ్యారంటీలు ప్రజలందరికీ అమలు చేసి చూపిస్తామని ఆగస్టు 15 తర్వాత రైతు రుణమాఫీ చేసి చూపిస్తామని మీరు ఖచ్చితంగా గడ్డం వంశీకి ఓటు వేస్తారని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని శ్రీధర్ బాబు కొనియాడారు మంథని అంటేనే శ్రీధర్ బాబు, శ్రీధర్ బాబు అంటేనే మంథని నియోజకవర్గ అభివృద్ధిని చేసి చూపిస్తాడని మీ అందరికీ తెలుసు. అని నేను మాటలతో చెప్పనని మంథని నియోజకవర్గాన్ని అన్ని విధాల ఆదర్శంగా తీర్చి దిద్దుతానని అభివృద్ధి చేసి చూపిస్తానని అంబేద్కర్ చౌకు కార్నర్ మీటింగ్ లో ప్రజలను ఉద్దేశించి శ్రీధర్ బాబు మాట్లాడినారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ ఎంపీపీ కొండ శంకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ నూకల బానయ్య పెంద్రు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** మాదాపూర్ లోని శిల్పరామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఈరోజు కూచిపూడి,భరతనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. కుమారి మేధా శ్రీగిరి కూచిపూడి నృత్య ప్రదర్శనలో వందే ఉమా సుతం,జయదేవ అష్టపడి సంచారధారాధ,మండూక శబ్దం అంశాలను ప్రదర్శించి మెప్పించారు.మాయ డాన్స్ అకాడమీ కుమారి భావన గౌరీ,బృందం భరతనాట్య ప్రదర్శనలో నటేశ కౌతం, ఓం గ్రీమ్, ఝూన్సీ కి రాణి ,విషమ కార కణ్ణన్, తిల్లాన అంశాలను రుహాణి, ఐర, భావన, సౌరభ్, అనన్య, విపిన్, అలంకృత, డోయల్ మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.ఈ కార్యక్రమానికి అన్న రావు,ప్రముఖ నాట్య కళాకారిణి కుమారి పూజిత కృష్ణ ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందిచారు.

## దేశ, అభివృద్ధి కోసం బీజేపీ పార్టీని గెలిపించండి.

### పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి



**మంథని ( ప్రశ్న న్యూస్)** పెద్దపెల్లి జిల్లా మంథని పట్టణంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం లో పాల్గొని. మన భారత దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే, మరోసారి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని , పేద ప్రజలకు అన్ని విధాల సౌకర్యాలు అందాలంటే, కమలం పువ్వు గుర్తుకు 13వ ఓటు వేసి గోమాసే శ్రీనివాస్ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని, కాంగ్రెస్ , టిఆర్ఎస్ ,పార్టీల జూట హామీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, పట్టణాల సుందరీకరణకు, బిజెపి కేంద్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని, ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రమగామిగా నిలిపిన నరేంద్ర మోడీ నిరంతరం కృషి చేస్తున్నారని, అతను ఈ ప్రాంతాన్ని దోపిడి నుండి రక్షించడానికి పెద్దపల్లి పార్లమెంట్లో బిజెపి పార్టీని గెలిపించాల్సిన బాధ్యత పెద్దపల్లి పార్లమెంటు ప్రజలందరి పైన ఎంతగానో ఉందని సునీల్ రెడ్డి ఓటర్లను కోరినాడు

## చేవెళ్ల గడ్డ రంజిత్ రెడ్డి అడ్డా..

### - యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ ఆఫ్రాజ్ ఖాన్



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** ఈ నెల 13 తేదిన జరగబోయే లోక్ సభ ఎన్నికల భాగంగా ఈరొజు మీడియా సమావేశంలో యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ ఆఫ్రాజ్ ఖాన్ మట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 14 సీట్లు గెలవడం ఖాయం అని, కేంద్రం లో రాహూల్ గాంధీ ప్రధానమంత్రి అవడం పక్క అని,చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి రెండు లక్ష్యల మెజారిటీతో గెలుపు ఖాయం అని, తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో గత నెల రోజుల నుండి విస్తృతస్థాయి ప్రచారం చేశామని యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ ఆఫ్రాజ్ ఖాన్ తెలిపారు.

# పట్నం సునీతరెడ్డిని ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించండి

### - మల్కాజ్‌గిరి అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం - ఎన్ఎంసీ 31, 32, 33 డివిజన్లలో కేఎస్సార్ విస్తృత ప్రచారం





**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, అందుకోసం కాంగ్రెస్ పార్టీ మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డిని హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ఓటర్లను కోరారు. శనివారం ఎన్నికల ప్రచారానికి చివరి రోజు కావడంతో ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డికి మద్దతుగా "ఇంటింటి ప్రచారం" నిర్వహించారు. కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళానాయకురాళ్లతో కలిసి పెద్ద ఎత్తున 31, 32, 33 డివిజన్లలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా 33వ డివిజన్‌లోని దుర్గామాత ఆలయం వద్ద పూజా కార్యక్రమం నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. 33వ డివిజన్ అధ్యక్షులు సర్ల లక్ష్మణ్ కేఎస్సార్‌ను శాలువాతో సత్కరించిన అనంతరం 33వ డివిజన్ మొదలుకుని, 31, 32వ డివిజన్లలో ప్రచారం కొనసాగించారు. ప్రచారంలో భాగంగా కొలన్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మల్కాజ్‌గిరి అభివృద్ధి చెందాలంటే, ప్రజల సమస్యలు తీరాలంటే అండదండగా ఉండే ఆపన్న "హస్తం" కావాలని, అందుకోసం మనందరి అభిమాన నాయకురాలు పట్నం సునీత మహేందర్‌రెడ్డిని సోమవారం జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గత పదిహేను రోజులుగా సాగుతున్న ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని కేఎస్సార్ హర్షం వ్యక్తం చేశారు. ఇంకా ఈ ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ ప్రచార కార్యక్రమంలో 33వ డివిజన్ అధ్యక్షులు సర్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షులు ఎన్.బాలకృష్ణ, 32వ డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, 31వ డివిజన్ అధ్యక్షులు పితాని శ్రీనివాస రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొలన్ శీనన్న అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

## తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

### - శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వీ. జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ, కార్యక్రమలకు ఆకర్షితులై బిఆర్ఎస్,బిజెపి ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.అల్విన్ కాలనీ డివిజన్ జై శంకర్ కాలనీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నాయకులు పవన్,శ్రీను కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు నల్ల సంజీవ రెడ్డి,బి.కృష్ణ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారిని జగదీశ్వర్ గౌడ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని,తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.సంక్షేమ ఫలాలు పేదలకు అందే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పార్లమెంటు టిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న కొప్పుల ఈశ్వర్



**మంథని (ప్రశ్న న్యూస్)** పెద్దపల్లి లోకసభ పరిధిలోని టిఆర్ఎస్ పార్టీ నుండి ప్రజలు నన్ను ఆదరిస్తారని కార్మికులలో ఒకటినైన నేను నన్ను భారీ మెజార్టీతో గెలిపిస్తారని పెద్దపల్లి లోకసభ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గంలో ని ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన హామీలను నమ్మకూడదని టిఆర్ఎస్ పార్టీ ఏం చేసిందో మీకు తెలుసునని మరోసారి మీరు నన్ను ఆదరించి 13వ తారీఖున టీఆర్ఎస్ కారు గుర్తుపై ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆశిస్తున్నాను ప్రజలను కోరేది ఒక్కటే ధర్మపురి బెల్లంపల్లి మంచిర్యాల్ చెన్నూరు రామగుండం మంథని పెద్ద పెల్లితోపాటు పెద్దపెల్లి పార్లమెంటులో పరిధిలోని ప్రజలందరూ, మహిళలు పురుషులు, యువత ,వృద్ధులు, నన్ను ఆదరిస్తారని కోరుకుంటున్నాను

## ఏం ధనుంజయ రెడ్డి ఎలా ఉన్నావ్

### వాకాటి నారాయణరెడ్డి ఆత్మీయ పలకరింపు

### తేదేపా ఎన్నికల ప్రచారం పాల్గోన్న వాకాటి నారాయణరెడ్డి



**ఓజిలి ( ప్రశ్న న్యూస్)** మాజీ మండల కన్వీనర్ తేదేపా సీనియర్ నాయకులు యద్దల ధనుంజయ రెడ్డి ని వాకాటి నారాయణరెడ్డి ఎలా ఉన్నావ్ అంటూ ఓజిలి మండలం లోని కురుగొండ తెలుగు దేశం పార్టీ బిజెపి జనసేన కూటమి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్ వాకాటి నారాయణరెడ్డి శనివారం ఆత్మీయంగా పలకరించారు. ఆనంతరం సూళ్లూరుపేట తేదేపా బిజెపి జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ ని , బిజెపి తరపున పోటీ చేస్తున్న తిరుపతి ఎంపీ అభ్యర్థిగా వెలగపల్లి వరప్రసాదరావును అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. సులూరుపేట కచ్చితంగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయ్ శ్రీ , తిరుపతి ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాదరావు అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఆయన వెంట తేదేపా యువ నాయకులు మల్లికార్జున్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆనంతరం తేదేపా యువ నాయకులు మల్లికార్జున్ రెడ్డి సులూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ దంపతులను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ గెలుపొందిస్తారని శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఢిల్లీ పార్టీలను నమ్మి మోసపోవద్దు

### -129 డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో పుప్పాల భాస్కర్



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** ఢిల్లీ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్‌లను ప్రజలు నమ్మి మోసపోవద్దని, మల్కాజ్‌గిరి నియోజకవర్గం అభివృద్ధి కేవలం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని 129 సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఓటర్లకు సూచించారు. ఎన్నికల ప్రచారం చివరిరోజైన శనివారం స్థానిక డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సూరారంలోని శ్రీరామ్‌నగర్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందని, ఎక్కడ చూసినా కరెంటు కోతలు విపరీతంగా పెరిగాయని, తీవ్ర మంచినీటి ఎద్దడి నెలకొందని, కాంగ్రెస్ అవగాహనరాహిత్య పాలనతో వివిధ రకాల పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయని, వంద రోజుల పాలన పూర్తిగా అస్తవ్యస్థంగా తయారైందని విమర్శించారు. మాజీ సీఎం కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ప్రజా సంక్షేమం కోసం ఎన్నో రకాల పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఓటర్లకు వివరించారు. అనంతరం పుప్పాల భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలను నమ్మి ఓట్లు వేస్తే రాష్ట్రానికి ఎలాంటి ఫలితం ఉండబోదని, ప్రజల సమస్యలపై పోరాడే బీఆర్ఎస్ పార్టీకి కారు గుర్తుకు ఓట్లు వేసి మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సిద్ధిక్, సినియర్ నాయకులు ఫిరోజ్, చంద్రశేఖర్ రెడ్డి, సురేష్, అప్పారావు, సుబ్బన్న, బషీరుద్దీన్, మురళీధర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదవారికి పెత్తం దారునికి మధ్య పోటీ

### తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** గూడూరు నియోజకవర్గంలో అక్రమంగా సంపాధించిన డబ్బులను ఓట్ల కోసం వేల రూపాయిలను వైకాపా పంపిణీ చేస్తోందని ఎన్టీవి. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్కుమార్ తెలిపారు గూడూరు పట్టణంలోని తెదేపా కార్యాలయంలో శనివారం విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ మాట్లాడుతూ పేదవారికి, పెత్తందారులకు మధ్య జరిగే ఎన్నికలని, ప్రజలు ఒక్కసారి అవకాశం ఇచ్చి మోసపోయారని, మళ్లీ వైకాపాకి అవకాశం ఇచ్చి మోస పోవద్దని చెప్పారు గూడూరు అభివృద్ధి చెందాలన్న, పేదలకు మంచి జరగాలన్న మీ అందరి మధ్య ఉన్న సునీల్కుమార్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైకాపా అవినీతి సొమ్మును తీసుకొని పేదవాడైన సునీల్కుమారికి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు అందరూ ఆలోచించి, మీరి అందరి నుంచి కోరుకునే తనని గెలిపిస్తే ప్రజలందరికి అండగా ఉండి సేవ చేసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పరసారత్నం నాయకులు పులిమి శ్రీనివాసులు, గుండాల భారతి, మల్లికార్జునెడ్డి, రహీమ్ తదితరులు పాల్గొన్నారు

## సంపాదకీయం

# చార్ సౌ... సాధ్యమేనా

లోక్‌సభ ఎన్నికల్లో మూడోసారి గెలిచి సత్తా చాటాలని భారతీయ జనతా పార్టీ ఆరాటపడుతోంది. 2024 ఎన్నికల్లో 400 సీట్లు గెలిచేందుకు బీజేపీ ఇప్పటికే రూట్‌మ్యాప్‌ను ప్రకటించింది. కొత్త పొత్తులు, విపక్ష నేతలను పార్టీలను చేర్చుకోవటంతో బాటు 2019లో ఓడిన స్థానాల మీద ప్రత్యేక దృష్టి పెట్టింది.2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ బలంలో నిలిచే సీట్లు 450. మోదీ చెబుతున్నట్లు బీజేపీ 370 గెలవాలంటే పోటీచేసే మొత్తం సీట్లలో కనీసం 82 శాతం సీట్లు గెలవాల్సి ఉంది. ఇప్పటి వరకు బీజేపీ చరిత్రలో ఆ పార్టీ 2019లో 70 శాతం సీట్లలో గెలిచింది. ఆ ఎన్నికల్లో 436 సీట్లకు పోటీ చేసి 303 సీట్లను బీజేపీ గెలుచుకోగలిగింది. పై సమీకరణాల నేపథ్యంలో బీజేపీ, దాని మిత్ర పక్షాలు కనీసం గతంలో గెలుచుకున్న సీట్లలో 60 నుంచి 70 సీట్లు కోల్పోయే పరిస్థితి నెలకొన్న నేపథ్యంలోనే బీజేపీ రెండు మెట్లు దిగి ఏపీ, ఒడిసా వంటి రాష్ట్రాల్లో పొత్తుకు సిద్దపడింది. 2019 ఎన్నికల్లో గెలుచుకున్న303కు అదనంగా మరో 97 స్థానాలు గెలిచి, 1984లో ఇందిరాగాంధీ మరణం తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన 49% ఓట్లు, 404 సీట్ల రికార్డును తిరగరాయాలని పనిచేస్తోంది. దీనికోసం 'అబ్ కీ బార్.. చార్ సౌ కీ పార్' అనే ఆకర్షణీయమైన నినాదాన్ని ఆ పార్టీ ప్రచారం చేస్తోంది. ప్రపంచపు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశపు కీలక రాజకీయ పక్షంగా బీజేపీ ఆకాంక్ష మెచ్చుకోదగినదే అయినా క్షేత్రస్థాయి వాతావరణం మాత్రం అదంత సులభం కాదనే సందేశాలు పంపుతోంది.బీజేపీకి ఆయువుపట్టుగా ఉన్న రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్ మొదటిది. ఇక్కడి 80 లోక్‌సభ సీట్లలో 2019లో ఆ పార్టీ 62 సీట్లు గెలిచింది. నాడు ఆ మిగిలిన స్థానాల్లో బీఎస్పీ 10, ఎస్పీ 5, ఇతరులు 3 స్థానాలు గెలుచుకున్నాయి. అయితే, 2022 యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 41.29 శాతం ఓట్లకే పరిమితమైంది. యూపీలో మోదీ, యోగీ చరిష్మా, అయోధ్య అంశాలు బీజేపీకి కలిసొచ్చే మాట నిజమే అయినా, ఈసారి అక్కడ సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీపార్టీ పొత్తుకు సిద్ధమయ్యాయి. మొత్తం 80 సీట్లలో 62 స్థానాల్లో ఎస్పీ, 17 సీట్లలో కాంగ్రెస్, 1 స్థానంలో ఆప్ పార్టీలు పోటీ చేయనున్నాయి. ఇక్కడ మాయావతి ఒంటరిగా పోటీచేయటం వల్ల 2019లో బీజేపీ సాధించిన 62 సీట్లలో కనీసం 15 సీట్లలో కోత పడే ప్రమాదం ఉంది. ఇక బీహార్ విషయానికి వస్తే.. అక్కడున్న మొత్తం 40 సీట్లలో 2019లో బీజేపీ 17, దాని నాటి మిత్రపక్షం జేడీయూ 16, లోక్‌జనశక్తి పార్టీ 6 సీట్లు సాధించాయి. అయితే, ఆ తర్వాత నితీష్ కుమార్ లాలూయాదవ్ ఆర్జేడీతో చేతులు కలిపి అసెంబ్లీ ఎన్నికల్లో నెగ్గి సీఎంగా బాధ్యతలు చేపట్టి, తాజాగా తిరిగి ఎన్డీయేలో చేరారు. ఈ గోడదూకుడు వ్యవహారం నితీష్‌తో బాటు బీజేపీకి కూడా చెడ్డపేరు తీసుకొచ్చింది. దీనికి తోడు కాంగ్రెస్, ఆర్జేడీ, వామపక్షాలతో పొత్తు పెట్టుకోవటంతో అక్కడ ఈసారి ఎన్డీయే సీట్లు సగానికి కోతపడనున్నాయని సర్వేలు చెబుతున్నాయి. ఆ పక్కనే ఉన్న జార్ఖండ్‌లో 14 సీట్లు ఉండగా, 2019లో బీజేపీకి 11, దాని మిత్రపక్షమైన ఏజేఎస్‌యు ఒక స్థానంలో గెలిచింది. 2024లో కాంగ్రెస్ 7, జేఎంఎం 5, వామపక్షాలు 2 స్థానాల్లో ఇక్కడ బరిలో దిగనున్నాయి. హేమంత్ సోరెన్ రాజీనామా తర్వాతి పరిణామాలు ఇక్కడ కాంగ్రెస్- జేఎంఎం కూటమి వల్ల బీజేపీ ఆరు సీట్లకి మించి గెలవటం కష్టమనే అభిప్రాయం ఉంది.మహారాష్ట్రలోని 48 సీట్లలో 2019లో బీజేపీ 23, శివసేన 18 స్థానాలు గెలవగా, కాంగ్రెస్, ఎంఐఎం చెరొకస్థానం, ఎన్సీపీ 4 సీట్లు గెలిచింది. కానీ, అసెంబ్లీ ఎన్నికల తర్వాత శివసేన.. కాంగ్రెస్, ఎన్సీపీతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయటం, అది శివసేన చీలికతో ప్రభుత్వం పడిపోవటం జరిగింది. ఈసారి శివసేన (ఉద్ధవ్) 19, కాంగ్రెస్16, శరద్పవార్‌ఎన్సీపీ 9 స్థానాల్లో పొత్తుమీద పోటీ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇక్కడ కూటమి అవకాశాలు గతంలో కంటే మెరుగుపడ్డాయని సమాచారం. ఇక ఒడిసాలో 21 సీట్లుండగా బీజేపీ-బీజేడీ పొత్తు కుదుర్చుకున్నాయి. ఇక్కడ బీజేపీ 8, బీజేడీ 13 సీట్లలో పోటీచేస్తున్నాయి కనుక ఇది బీజేపీకి విన్ విన్ డీల్ లాంటిది. ఇక పశ్చిమబెంగాల్‌లోని 42 సీట్లలో 2019లో బీజేపీ 18 సీట్లు గెలిచింది. ఈసారి మమత ఒంటరి పోరుకు సిద్ధం కావటంతో కాంగ్రెస్, వామపక్షాలతో కలిసి బరిలో దిగనుంది. ఇక్కడ బీజేపీ బలం గతంలో కంటే తగ్గే అవకాశం ఉండటం ఇండియా కూటమికి కలిసొచ్చే అంశం కావచ్చు. ఇటీవలి మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో బీజేపీ అధికారంలోకి వచ్చిన మాట నిజమే అయినా కాంగ్రెస్, బీజేపీల మధ్య ఓట్ల శాతం తక్కువే. ఈ మూడు రాష్ట్రాల్లోని 65 సీట్లలో 2019లో బీజేపీ 61 స్థానాల్లో గెలిచింది. 2024 ఎన్నికల్లో బీజేపీ ఈ మూడు రాష్ట్రాల్లో 40 సీట్లకు మించి సాధించే అవకాశం లేదని సర్వేలు చెబుతున్నాయి.ఇక.. గుజరాత్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లలోని 52 లోక్‌సభ సీట్లుండగా, 2019లో వీటన్నింటిలోనూ బీజేపీయే గెలిచింది. కానీ, ప్రస్తుతం హిమాచల్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉండటం, ఢిల్లీ, గుజరాత్‌లో కాంగ్రెస్- ఆప్‌తో పొత్తు, హర్యానాలో వీస్తున్న కాంగ్రెస్ సానుకూల పవనాల వల్ల ఈ 5 రాష్ట్రాల్లో బీజేపీ గతంలో కంటే 12 సీట్లు కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది. ఇక దక్షిణాదిన గల తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, కర్నాటక, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలలో మొత్తం 128 సీట్లుండగా, 2019లో బీజేపీ కర్ణాటకలో 25, తెలంగాణలో 4 సీట్లు గెలిచింది. ఈసారి కర్ణాటకలో కాంగ్రెస్ హవా కారణంగా పది స్థానాలకు, తెలంగాణలో 4 సీట్లకే పరిమితం కానుందని సర్వేలు చెబుతున్నాయి. అయితే.. ఏపీలో జనసేన- టీడీపీ పొత్తులో 6 సీట్లు పొందినా అందులో గెలిచేది సగమే. ఈ క్రమంలో మొత్తంగా చూసినప్పుడు దక్షిణాదిలో బీజేపీ సొంతగా గెలిచే సీట్లు 18 లోపే ఉండవచ్చు. తమిళనాడు, కేరళలో అది సీట్లు పొందే పరిస్థితి లేదు.మరోవైపు పంజాబ్‌లోని 13, జమ్మూ కాశ్మీర్‌లోని 6, గోవాలోని 2 .. మొత్తం 21 సీట్లలో 2019లో బీజేపీ 6, కాంగ్రెస్ 9, అకాలీదళ్ 2, నేషనల్ కాన్ఫరెన్స్ 3, ఆప్ ఒక సీటు గెలుచుకున్నాయి. ఈసారి ఇక్కడ బీజేపీకి ఒకటో రెండో పోవటం తప్ప లాభం వచ్చే అవకాశం కనిపించటం లేదు. ఈశాన్య భారతంలోని అస్సాంలో 14, మిగిలిన ఆరు రాష్ట్రాల్లోని 11 స్థానాల్లో 2019లో వీటిలో 15 సీట్లు బీజేపీ గెలవగా, 5 సీట్లు దాని మిత్రపక్షాలు గెలిచాయి. ఇక్కడ ఇంతకంటే బీజేపీ పొందటానికి ఇంకేమీ కనిపించటం లేదు. చివరగా 6 కేంద్ర పాలిత ప్రాంతాల్లో 6 సీట్లుండగా, 2019లో బీజేపీ, కాంగ్రెస్, ఇతరులు తలా రెండు సీట్లు గెలుచుకున్నాయి. కనుక ఇక్కడ కూడా బీజేపీ అదనంగా పొందటానికి ఏమీ లేదు.ఏది ఏమైనా మోదీ నినాదం ఏమేరకు నిజమవుతుందో చూడాలంటే దేశ ప్రజలు జూన్ 4 వరకు వేచి చూడాల్సిందే.

# మారాల్సింది ఓటర్లు





ఈ మధ్య గోడలపైన ఎక్కడా చూసిని సిగ్గులేదా.. ఓటును అమ్ముకునే వ్యక్తి బతికున్న శవంతో సమానమని పోస్టర్లు కనబడుతున్నాయి.. జై భారత్ అనే సంస్థ ఓటర్లను కనువింపు చేయడానికి రాజకీయ నేతల మాటలకు మోసపోకుండా డబ్బుకు మద్యానికి లొంగాకుండా రాజ్యంగం కలిగించిన ఓటు హాక్కును నీతిగా, నిజాయితిగా వాడుకోవలని జెస్ట్ ఫర్ ఓటు క్యాంపెన్ ను చెపటింది. అందులో భాగంగానే ఈ పోస్టర్లను గోడలపై అతికించి ప్రజలకు అవగాహన కల్పిస్తుంది. ఇదంతా ఎందుకూ అంటే నిద్రపోతున్న ప్రజలను మేము నిద్రలేపుతున్నాము.. నాటి స్వాతంత్ర్య యుద్ధం కన్న గొప్ప యుద్ధాన్ని మేము చేపట్టాము. మేము చేసేది తప్పుకాదంటున్నారు. నిజమే కదా నోటుకు మందుకు ఓటు వేసి మన జీవితాన్ని.. మన భవిష్యత్తును మనమే అమ్ముకుంటున్నాము. ఒకరకంగా చెప్పాలంటే వ్యస్య కన్న హీనంగా ఓటర్లు బతుకుతున్నారు. ఆమె ఒంటిని అమ్ముకుంటుంది. ఓటర్లు జీవితాన్నే అమ్మేసుకుంటున్నారు. ఓటర్ల కన్న వ్యస్య గొప్పదని ఎందుకన్నానంటే.. వ్యస్య శరీరాన్ని అమ్ముకుని జీవితాన్ని బాగుపర్చుకోవాలని చూస్తుంది. కానీ ఓటర్లు శరీరాన్ని కప్పుకుని జీవితాన్నే అమ్మేసుకుంటున్నారు. మరి ఓటర్ల కన్న వ్యస్య గొప్పదే కదా..

నాలుగు రూపాయలు పెట్టి కొన్న టమాటలనే దళారి 10 రూపాయలకు మార్కెట్లో అమ్ముతుంటాడు. అందులోనే వాడు కొన్నదానికి.. అమ్మేదానికే కాకుండా తనకు కావల్సిన ఖర్చులన్ని రాబట్టుకుంటారు. మరి లక్షలు కోట్లు ఖర్చు పెట్టి ఇంటింటికి తిరిగి మద్యాన్ని పంచి, కాసులు ధారపోసిన రాజకీయ నేతలు ఖర్చుపెట్టిన సొమ్ము రాబట్టు కోవాలనుకోవడం తప్పు కాదు కదా.. తప్పంతా మనలోనే ఉంది. ఉచితాలకు లొంగి.. సోమరిపోతులుగా మారి.. మన సొమ్ము మనకే ఇస్తున్నారు కదా అంటూ పరుగులు తీసి ఉచితాలకు ఓటు వేసి, తీర చేతికందకా బిక్కమొఖం వేసుకుని రోడ్లపై తిరుగుతూ ఉద్యోగాలు ఇవ్వలేదు.. నిరుద్యోగ బృతి ఇవ్వలేదు అంటూ ప్రభుత్వాలను తిడుతుంటాం.. మరాల్సింది ఓటర్లు రాజకీయ నేతలు కాదు. ప్రైవేటు ఆసుపత్రులు, ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వానికి సొమ్మక్కడొస్తుంది. ప్రభుత్వ పాఠశాల్లలో విద్యార్థులు లేనప్పుడు.. ఆసుపత్రుల్లో వ్యాధిగ్రస్తులు లేనప్పుడు డాక్టర్లు టీచర్లు మాత్రం ఎందుకు? గోడలకు బల్లలకు చదువులు చెప్పి.. వైద్యం చేయడానికా.. కావల్సింది దళితబందు.. నిరుద్యోగ భృతి, పెన్సన్లు కాదు.. ఉచిత విద్య, ఉచిత వైద్యం. అందుకోసం పోరాడండి మన జీవితాలు బాగుపడతాయి. ఇదే విషయాన్ని జైభారత్ సంస్థ ఓటర్లకు కళ్లకు కట్టినట్టు చూపిస్తుంది.

# ఊడుగ చెట్టుతో ఉపయోగాలు ఎన్నో

**మహోత్తరమైన చెట్టు ఊడుగ చెట్టు ఈ చెట్టు కన్నా శక్తివంతమైనది వేరొకటి లేదని చెప్పుకోవాలి,**



ఈ చెట్టుకు విచిత్రమైన స్వభావం వుంది. ఊడుగు కాయలు భాగా పండి క్రింద పడిపొవును, ఇలా క్రింద పడినవి ఆరుద్రనక్ష్త్రం రోజున వచ్చు ఉరుములు మెరుపులకి ఈ క్రింద పడిన గింజలు మరళ చెట్టుకెళ్లి అతుక్కుపొతాయి, కొన్ని సమయాల్లో ఈ ఉరుముల మెరుపులకి ఈ గింజలు ఎక్కడివక్కడ పారిపొతాయి ఒకదానికొకవెనుక చీమలు బారినట్టు పారుకుంటా పొవును, కొందరు మంత్రగాళ్ళు తాంత్రిక విద్యలు అనగా మాయలు మంత్రాలు చేయడానికి ఇలాంటి సమయంలో ఈ ఎగిరే గింజలను ఒక బట్ట కింద పరచి కొన్ని రకాల పూజల ద్వారా ఆ గింజలని బట్ట మీద పడేలా చేసి ఈ గింజలతో నూనె తిసి ఈ నూనె బహు రకాల మాయలు మంత్రాలకు ఉపయేగించేవారు. మనుస్యులు మాయమయ్యే యేగాలు కూడా ఈ గింజలతో ఎన్నో రకాలుగా ఉన్నాయి.

అంత గొప్ప సాదనలు మనం చేయలేకపొయినా ఈ క్రింది విధంగా వీటియెక్క సామర్ద్యాన్ని మనం ఉపయేగించుకొవచ్చును.

1) ఊడుగ గింజల నుంచి నూనె ని తీయడం 7 రోజులు నువ్వులనూనె లో ఊడుగ గింజల చూర్నం వేసి అనగా 7 రోజులు భావన చేసి ఆ తర్వాత స్వచ్చమైన కంచుపాత్రలో వేసి తీవ్రమైన ఎండలో ఈ పళ్ళెమునుంచితే ఈ గింజలలోనుంచి నూనె చుక్క చుక్కకారుతుంది, ఈ నూనెని వేరొక కంచుపాత్రలో సేకరించి ఈ నూణెని సాదనాలకి వాడుకొవచ్చును.

2) ఊడుగతైలం, పాలు, నెయ్యి కలిపి అందులో ఏ చెట్టుగింజలైనా నానవేసి తీసి నాటి చేపమాంసపునీటితో తడుపుతూ వుంటే వెంటనే మెక్కలు పుట్టుకొస్తాయి.

3) ఆముదపుగింజగాని, కాకరగింజగానీ దానిమ్మగింజగానీ ఊడుగతైలంతో కలిపి నాటి ఈ తైలంతోనే తడుపుతూవుంటే క్చణంలో మెక్కమెలిచి పండ్లను కూడా కాస్తుంది.

4) తామర గింజలను ఊడుగతైలములో భావనచేసి దానిని నీళ్ళలో వేస్తే అది పూలతోకూడ పుట్టి ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

5) నీటిలోపుట్టేవి గాని, మెట్టపాంత్రాల్లో పుట్టెవి గాని ఏ గింజలనైనా ఊడుగనూనెలో భావనచేసి నాటితే అవి వెంటనే మెలుస్తాయి.

6) పాతబడిన ఊడుగ విత్తనాలు 3 కేజీలు సేకరించి మెత్తగా దంచాలి, సరిపొయేంత కుండను తీసుకొని దానికి అడుగున ఒక చిల్లువేసి ఈ చిల్లుకు సరిపడు లావుగలది ఆరుఅంగుళముల పొడవు గల ఇనుపకడ్డీను చొనిపి, ఆ కుండలో దంచిన ఊడుగుగింజలు పొయాలి. కుండకన్నా పెద్దదిగా ఒక గొయ్యిత్రవ్వి అందులో ముందుగా ఒక వెడల్పుమూతిగల సీసపు పాత్రనుంచి దానిపైన ఊడుగుగింజలున్న కుండను పెట్టాలి. కుండ అడుగునున్న చిల్లునుండి ఇనుపకడ్డీ ద్వారా క్రిందకి జారిపడే తైలం ఈ పాత్రలో పడేటట్టుగా అమర్చాలి. కుండా కంటం వరకూ గోతిలో ఉండాలి. కుండకు చుట్టూ గుర్రపు లద్దెతో పూడ్చి 6 నెలలు వుంచి, జాగ్రత్తగా కుండ క్రింద సీసపుపాత్రలోని అంకోలతైలాన్ని సేకరించి భద్రపరుచుకొవాలి.

ఈ అంకోల తైలాన్ని రాచిన రాయిగాని, మట్టిగాని, భావినీటిలో వేసిన యడల అది రాత్రంతా మండుతూ వెలుగుతూంటుంది. ఈ తైలంలో నానవేసిన గింజలు నీటిలో వేసిన వెంటనే మెలకెత్తుతాయి.

7) అంకోలా తైలాన్ని రెండు రాల్లకి పూసి దగ్గర వుంచితే ఈ రెండు రాల్లు ఒకటినొక్కటి కొట్టుకొనును.

8) అంకోలా తైలం స్వచ్చంగా తిసి సేకరించి , ఈ తైలాన్ని తెల్లబొల్లి మీద పూస్తే తెల్లబొల్లి నశిస్తుంది.

9) ఈ అంకోలా తైలం చాలా శక్తి వంతమైనది శరీరానికి రాచుకొంటే శరీరం నేయి రాచినట్లుగా మ్రుదువుగా కోమలంగా ఉంటుంది. ఈ తైలం దేహమును వజ్రంలా ద్రుడంగా మెరిసేలాగా చేయును.

10) ఊడుగ తైలం తీసే మరొక విధానం : ఊడుగ గింజలని దంచి ఒక కుండలో వేసి, వేడినీరు పొసి ఉంచి మరునాడు, తీసుకొని, వేరే పాత్రలోవేసి కొద్దిగా క్చార ద్రవ్యం వేసి ఉంచి తీసుకొవాలి. తరువాత తిలపర్నీ అనగా నీటిచెంచలి, వావిలి, రక్తచందనం, చందనం వేరు చూర్నాన్ని సమభాగంగా కలిపి మద్యమాగ్నిపై రెండు రాత్రులు 36 గంటలు వండుతూ ఆ పాత్రలో మరొ చిన్న పాత్రనుంచాలి. నీరంతా ఇగిరిపొయిన తర్వాత దానిలో తైలం పడుతుంది. దానిని సీసపు పాత్రలో భద్రపరచి యేగాలలో వాడుకొవాలి.

11) ఒక కుండలో ఊడుగగింజల మరియు చేదుపుచ్చ వేర్లు ఈ రెండునూ దంచి కుండలో వేసి అందులో తగినంత కాంజికాన్ని పొసి , మ్రుద్వగ్నిపై వండితే కల్కం పైన అంకోలా తైలం నేయివలే తేలుతుంది. దీనిని జాగ్రత్తపెట్టుకొవలెను.

12) శవమును కొంచెము సేపు బ్రతికించుట : మరణించిన మనుస్యుని నోటియందు ఒక చుక్క ఊడుగ తైలమును వేసినచో, ఆ శవము మరికొద్ది సేపు నిముసములు ప్రాణంపోసుకొని శరీరాన్ని కదలాడి వీలుఅయితే కొన్ని మాటలు మాట్లాడును, ఇది మూగవాల్లమీద మాటలు రాని పసివాళ్ళ మీద ప్రయేగించరాదు,అప్పుడే మాట్లాడుతూ చనిపొయిన శవానికి మాములుగా మాట్లాడుతూ వుండి చనిపొయిన శావానికి ఈ ప్రయేగం చేయాలి.

13) ఒంటె చర్మంతో చేసిన చెప్పులకి. ఊడుగ తైలంతో మర్ధించిన తెల్ల ఆవాలపిండిని ఆ చెప్పులకి వత్తుగా పూసి అవి తొడుక్కొని ప్రయాణం చేస్తే 100 మైళ్ళ దూరాన్ని సునాయాసంగా ప్రయాణించవచ్చును.

14) ఊడుగ విత్తులు తెల్ల ఆవాలు సమాన భాగాలు కలిపి గానుగలో నైపుణ్యంతో తైలం తీయాలి. ఈ తైలాన్ని ముక్కులోకి వేసుకొంటూ నస్యం చేస్తున్న యడల, వంద సంవత్సరాల వృద్దుడైననూ అందంగా 20 ఏళ్ల యువకునివలే చర్మం తయారవుతుందని రాజమార్తాండ రసాయనం అనే శాస్త్రంలో తెలుపబడింది.

15) ఈ చెట్టుకున్న అత్యద్బుతగుణం వెంటనే పుట్టించడం, ఇదే నియమంతో ఈ అత్యద్బుత తైలం అత్యంత త్వరగా వెంట్రకల రావడానికి అశ్వనీ దేవతలతే చెప్పబడిన గప్ప యేగం ఇది. చేసుకన మేలు పొందండి.

# నటరాజస్వామి ఆనందతాండవ క్షేత్రం చిదంబరం

పరమశివుడు నటరాజస్వామిగా ఆనంద తాండవం చేసిన మహాపుణ్యక్షేత్రం చిదంబరం. తమిళనాడులోని చిదంబరం పంచభూత క్షేత్రాల్లో ఒకటిగా యుగయుగాల నుంచి ప్రసిద్ధిపొందింది. పంచభూతాల్లో ఒకట్కైన ఆకాశతత్వానికి నిదర్శనంగా నిలుస్తోంది. 50 ఎకరాలుగా పైగా ఉన్న సువిశాల స్థలంలో విస్తరించివున్న ఈ క్షేత్రంలో శివ, కేశవ మందిరాలు ఉండటం విశేషం. వైష్ణవులకు శ్రీరంగం ఎంత పవిత్రమో.. శైవులకు చిదంబరం అంత పవిత్రమైన మహాక్షేత్రమని పురాణ గ్రంథాలు పేర్కొంటున్నాయి. పంచభూత ఆలయాల్లోని శ్రీకాళహస్తి, కంచి, చిదంబరం ఒకే అక్షాంశంపై నిర్మితమై ఉండటం విశేషం.నటరాజస్వామి.. ఇక్కడ ఈశ్వరుడు నటరాజస్వామిగా దర్శనమిస్తాడు. నాట్యభంగిమలో ఉన్న స్వామి పాదం కింద అజ్ఞానం రాక్షసుడి రూపంలో ఉంటుంది.చేతిలో నిప్పు దుష్టశక్తులను నాశనం చేస్తుందని అర్థం. అలాగే మరో హస్తం సర్వజగత్తును పరిరక్షించేవాడని సూచిస్తుంది. ఢమరుకం జీవం పుట్టుకను సూచిస్తుంది. పరమశివుడు చిద్విలాస నాట్యాన్ని వీక్షించాలని ఆదిశేషువు ఆశిస్తాడు. అంత మహావిష్ణువు యోగ స్వరూపుడ్కైన పతంజలి రూపాన్ని ప్రసాదించి భూమిపైకి పొమ్మని ఆజ్ఞాపించినట్టు పురాణాలు పేర్కొంటున్నాయి.

**స్థల పురాణం** 'చిత్' అంటే మనస్సు. అంబరం అంటే ఆకాశం అని అర్థం. ఎన్నో యుగాలకు ముందు పరమేశ్వరుడు ఇక్కడి తిలై వనాల్లో విహరించేవాడు. శివుడు భిక్షువు రూపంలో తిరుగు తుంటే మోహిని అవతారంలోని విష్ణుమూర్తి ఆయనను అనుసరిస్తాడు. పార్వతీనాథుని ప్రకాశ‌వంతమైన తేజస్సుకు మునుల సతీమణులు ఆశ్చర్యానికి లోనవుతారు. దీంతో ఆగ్రహించిన ము నులు సర్పాలను వదులుతారు. లయకారకుడ్కైన శివుడు వాటిని మెడకు, నడుముకు కట్టుకుం టాడు. ఈ సంఘటనతో మరింత ఆగ్రహించిన మునులు ఒక రాక్షసుడిని పంపుతారు. శివుడు ఆ రాక్షసుడి వీపు మీద కాలు మోపి కదలకుండా చేస్తాడు. అనంతరం ఆనందతాండవం చేస్తాడు. దీంతో భగవంతుని నిజ స్వరూపాన్ని గ్రహించిన మునులు ఆయనను శరణు వేడుకుంటారు. చిదంబర రహస్యమంటే.. ఈ క్షేత్రంలో స్వామి విగ్రహ, ఆకార రహిత ఆకాశ, స్ఫటిక లింగ రూపాల్లో ఉంటారు. అయితే, విగ్రహాన్ని మాత్రమే చూడగలం గానీ ఇతర రూపాలను చూడలే ము. చిత్‌సభానాయక మండపంలోని స్వామివారు ఆకాశ రూపంలో కంటికి కనిపించకుండా ఉంటారు. పురోహితులు మందిరంలోని తెరను తొలగించి హారతిని ఇస్తారు. భగవంతుడు ఆదియును అంతమును లేనివాడు అనేందుకు ఇంతకన్నా నిదర్శనం ఉండబోదు. మన అజ్ఞానాన్ని తొలగించుకొని భగవంతున్ని సన్నిధిని వీక్షించడంతో దివ్యానుభూతి కలుగుతుంది.

**గోవిందరాజస్వామి సన్నిధి :** ఆలయ ప్రాంగణంలోనే శ్రీ గోవిందరాజస్వామి మందిరం ఉంది. శివ,కేశవ మందిరాలు ఒకే ప్రాంగణంలో ఉండటం అరుదైన విశేషం. హరి, హరులకు ఎలాంటి భేదాలు లేవని ఈ క్షేత్రం నిరూపిస్తోంది. 108 దివ్యదేశాల్లో ఒకటిగా గోవిందరాజస్వామి ఆలయాన్ని పేర్కొంటారు. కులశేఖర ఆళ్వారు తన రచనల్లో ఈ ఆలయాన్ని ప్రస్తావించారు. మానవదేహానికి ప్రతీక.. ఆలయం మానవ దేహానికి ప్రతీకగా ఉంటుందని పెద్దలు చెబుతారు. నమఃశివాయ మంత్రంలో 21,600 బంగారు పలకలను వినియోగించారు. ఒక మనిషి ప్రతిరోజూ తీసుకునే శ్వాస ప్రక్రియతో ఈ సంఖ్య సరిపోతుంది. అలాగే చిత్‌సభ (పొన్నాంబళం)లో 72 వేల మేకులు వాడారు. ఇది మన దేహంలోని నరాల సంఖ్య అని చెప్పవచ్చు. ఇలా అనేక విశేషాల సమాహారంతో కూడిన చిదంబర క్షేత్ర సందర్శన మనకు మంచి ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగిస్తుంది.

ప్రజాప్రశ్న
హైదరాబాద్, ఆదివారం 12, మే 2024

# నిబంధనలు అతిక్రమిస్తే శిక్షలు తప్పవు

## – ధర్పల్లి ఎస్సై విక్రం





**ధర్పల్లీ(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లీ మండల కేంద్రంలో ని పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా స్థానిక మండల ప్రజలకు పోలీసు వారి నిబంధనలు తెలియజేశారు. వాటిని అతిక్రమిస్తే శిక్షలు తప్పు అని ధర్పల్లి ఎస్సై విక్రం అన్నారు. గ్రామంలో పోలీస్ కవాతు నిర్వహించి పోలీసులకు గల బాధ్యతలు వాటిని అమలుపరిచే తీరును వివరంగా ధర్పల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేసి అందరికీ తెలియజేశారు. ధర్పల్లి మండల నాయకులకు, ప్రజలకు, యువతకు సూచనలు చేశారు అవి శాంతియుతంగా ఓటింగ్ జరిగే విధానం ద్వారానే పాల్గొనాలి ఎవరున్నారు అధిక్రమిస్తే శిక్ష తప్పదని ఆయన అన్నారు. ఈ నెల 13 వ తేదీ న పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందున ఎలక్షన్ కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారము సి పి నిజామాబాద్ ఆదేశాలు జారీ చేశారు దాని ప్రకారం నియమాలు అమలులో ఉంటాయి. 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 14 వ తెది ఉదయం 6 వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుంది. సెక్షన్ 144 అమలు లో ఉన్నందున 5 గురు అంత కంటే ఎక్కువగా వ్యక్తులు గుమిగూడి ఉండొద్దని పోలింగ్ డే 13వ నాడు ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ పార్టీకి చెందిన వారైనా కూడా 200మీటర్ల లైన్ బయట, ఇంకా ఎక్కడ కూడా టెంట్లు వేయరాదు, ఒక టేబుల్ 2 చేర్లు మాత్రమే వేసుకోవచ్చు, గొడుగులు వేసుకోవచ్చు. పార్టీ గుర్తులు, పార్టీ కండువాలు, పార్టీ టోపీలు ధరించి ఉండరాదు ఇతర నియోజకవర్గాలకి చెందిన వ్యక్తులు ధర్పల్లీ మండలం లో ఉండడం నిషేధం ఫంక్షన్ హాల్స్ లో, కమ్యూనిటీ హాళ్లలో , గెస్ట్ హౌస్ లలో ఇతర నియోజకవర్గ ప్రజలని ఉంచరాదు.వైన్ షాప్స్ , కళ్ళు దుకాణాలు మూసి వేయాలి.పోలింగ్ స్టేషన్(పోలింగ్ బూత్) నుండి 200 మీటర్స్ దూరం లోపల గల ఇండ్లలో ఆ ఇంటి వారు తప్ప ఇతరులు ఉండరాదు. పోలింగ్ డే 13. నాడు పోలింగ్ స్టేషన్(పోలింగ్ బూత్) లోనికి మొబైల్ ఫోన్లు, వాటర్ బాటిల్ లకి అనుమతి లేదు.ఎట్టి పరిస్థితుల్లో ఓటు వేసే వారు మొబైల్ ఫోన్ ని తీసుకొని రాకూడదు.టెంట్ హౌస్ ఓనర్లు ఎవరు కూడా ఏ రాజకీయ పార్టీల వారికీ కూడా పోలింగ్ రోజున పోలింగ్ బూతుల బయట వేయడానికి టెంట్లు ఇవ్వకూడదు.పై తెలిపిన నిబంధనలు ఎవరైనా అతిక్రమించినచో చట్ట ప్రకారం క్రిమినల్ కేసు లు నమోదు చేయబడతాయని ధర్పల్లి ఎస్ఐ విక్రం తెలిపారు.

# ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

**- పోలీస్ అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలి.**

**- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ వెల్లడి**




**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** జిల్లాలో స్వేచ్ఛయుత వాతావరణం లో ఎన్నికల నిర్వహణకు పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పీ అన్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా జిల్లాకు వచ్చిన పోలీస్ అధికారులు,సిబ్బందితో జిల్లా కేంద్రం లోని పద్మనాయక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఎన్నికల విధులకు వచ్చిన సెంట్రల్ ఆర్మ్డ్ ఫోర్స్, వివిధ రాష్ట్రాలకు చెందిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎన్నికల ప్రాముఖ్యతను వివరిస్తూ, ఎన్నికల విధులు ఏవిధంగా పకడ్బందీగా నిర్వహించాలి అని, సిబ్బంది చేయవలసిన, చేయకూడాని విధుల గురించి జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ క్షుణ్ణంగా వివరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాన్ని ఎట్టి పరిస్థితులలోనూ వదిలి వెళ్లరాదన్నారు. ఓటు హక్కును వినియోగించుకోవడానికి వచ్చిన వారితో మర్యాదపూర్వకంగా ఉండాలని, అనవసర విషయాలు చర్చించవద్దన్నారు. పోలింగ్ జరుగుతున్న సమయంలో పోలింగ్ ప్రశాంత వాతావరణానికి భంగం కలిగే ఏ చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఓటర్లు ఎవ్వరూ కూడా సెల్ ఫోన్ లు, మందుగుండు సామాగ్రి, ఇంక్ బాటిల్స్, వాటర్ బాటిల్స్, పోలింగ్ బూతు లోనికి తీసుకువెళ్లారాదని, సెల్ఫీలు దిగడం నిషేదం అన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత ఉన్నతాధికారాలు ఆదేశాలు లేనిదే ఎవ్వరూ కూడా తమ విధులనుండి వెళ్లరాదన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. భారత ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కగా అమలు చేస్తామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగటానికి ఆస్కారం ఉన్న వెంటనే సంబంధిత యస్.హెచ్.ఒ. లకు, రూట్ మొబైలు అధికారికి సమాచారం అంధించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ అధికారి అనుమతి లేనిది పోలింగ్ స్టేషన్ లోనికి వెళ్లారాదని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ లు వినోద్ కుమార్, భీం రావ్, ఏ.ఎస్.పి శివం ఉపాధ్యాయ, డిఎస్పీలు,ఇన్స్పెక్టర్లు,ఆర్.ఐ లు,ఎస్.ఐ లు,పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాల సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వ స్కీములన్నీ స్కాములే

**- రేషన్ బియ్యం అక్రమ ఎగుమతితో రూ.15 వేల కోట్లు దోచుకున్నారు**

**- ఏజీఅండ్ పీ భూగర్భ గ్యాస్ పైప్ లైన్ నిర్మాణ అవకతవకలపై సమాధానం చెప్పాలి**

**- 33 వార్డులకు ఖర్చుచేసిన 6.6 కోట్ల నిధులకు లెక్కలు చెప్పాలి**

**- జగన్ గారూ...రాష్ట్ర ప్రజలందరినీ యూరప్ ట్రిప్ కు తీసుకెళ్లండి**

**- రక్షణ కల్పించాలని కేంద్ర మంత్రి సహాయ కార్యదర్శికి ముందస్తు ఫిర్యాదు**

**- సునీల్ కుమార్ ను 20వేల మెజారిటీతో గెలిపించుకుంటాం**

**- రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం**

**- తెదేపా రాష్ట్ర కార్యదర్శి కనుమూరి హరిశ్చంద్ర రెడ్డి**



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** వైసిపి ప్రభుత్వంలో స్కీములన్నీ స్కాములేనని, ఒక్క రేషన్ అక్రమ ఎగుమతితో సీఎం జగన్మోహన్ రెడ్డి 15వేల కోట్ల రూపాయల నుండి 20 వేల కోట్ల రూపాయల వరకూ దోచుకున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరు హరిచంద్రారెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. శనివారం గూడూరు పట్టణంలోని తూర్పువీధిలో కనుమూరు నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి నలభై ఎనిమిది లక్షల ఏడువందల తెల్ల రేషన్ కార్డులున్నాయన్నారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు 2021 ఫిబ్రవరిలో ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ యోజన పథకంలో భాగంగా ఇంటి వద్దకే ఒక వ్యక్తికి ఐదు కేజీల వంతున బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. దీనికిగాను రాష్ట్ర వ్యాప్తంగా 28200 వాహనాలు, ఒక్కో వాహనానికి ముగ్గురు సిబ్బంది రూ. 21వేలు అందిస్తూ ఈ పథకాన్ని కొనసాగించారన్నారు. అయితే అదే సమయంలో రాష్ట్రంలోని 29 వేల రేషన్ షాపులకు ఒక్కో షాపుకు రెండు వందల రేషన్ కార్డులు కేటాయించారన్నారు. ఈ నేపథ్యంలో కేంద్రం సర్వే నిర్వహించి 68 లక్షల తెల్ల రేషన్ కార్డులే అర్హులని తేల్చిందన్నారు. వాటికి మాత్రమే బియ్యం పంపిణీ చేస్తామని కేంద్రం స్పష్టం చేసిందన్నారు. ఈ నేపధ్యంలో సీఎం జగన్మోహన్ రెడ్డి మరో 60 లక్షల రేషన్ కార్డులకు ఇండెంట్ పెట్టుకుని కేజీ మూడు రూపాయల వంతున కొనుగోలు చేసి రూపాయికి విక్రయించేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. రెండేళ్లపాటు ఈ పంపిణీ ప్రక్రియ కొనసాగిందన్నారు. అయితే వాస్తవానికి 60 లక్షల కార్డులు భోగస్ అన్నారు. 60 లక్షల కార్డుల బియ్యాన్ని రీ పాలిష్ చేసి కాకినాడ పోర్టు నుండి నెలకు 1.2 లక్షల టన్నుల బియ్యం ఇండోనేషియా, వియత్నాం తదితర దేశాలకు కిలో 70 నుండి 120 రూపాయల వరకూ ధరతో అక్రమ ఎగుమతి చేశారని ఆరోపించారు. ఈ లెక్కన సుమారు 15 వేల కోట్ల రూపాయల నుండి 20 వేల కోట్ల రూపాయల వరకూ రేషన్ బియ్యంలో భారీ కుంభకోణం జరిగిందన్నారు. ఈ విషయం కేంద్రం దృష్టికి వెళ్లిందన్నారు. త్వరలోనే సీబీఐ విచారణ చేపట్టే అవకాశం కూడా ఉన్నట్లు సమాచారం ఉందన్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మే 14 నుండి జూన్ ఒకటవ తేదీ వరకూ కుటుంబ సమేతంగా యూరప్ పర్యటనకు వెళ్లేందుకు అనుమతి కోరారని, నిద్రలేచినప్పటినుండి నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీ, మైనారిటీలు, చెల్లెమ్మలు, అక్కలూ, అవ్వా తాతలూ అంటూ తన కుటుంబంగా భావిస్తున్నానని అనేక సార్లు ప్రకటిస్తుంటారన్నారు. అలాంటప్పుడు మీ కుటుంబం మాత్రమే మంచుకొండల్లో సేదతీరుతూ రాష్ట్ర ప్రజలను ఎండల్లో విలవిల్లాడించడం సరికాదన్నారు. అందరినీ యూరప్ కు తీసుకెళ్లాలని సూచించారు. పాస్ పోర్టులు లేనివారికి యూరప్ ట్రిప్ కు అయ్యే ఖర్చును ఖాతాల్లో జమచేయాలన్నారు. అలాగే గూడూరు మునిసిపాలిటీలో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. పట్టణంలోని 33 వార్డులకు కేటాయించిన 6.6 కోట్ల రూపాయలు ఏ అభివృద్ధి పనులు చేపట్టారో ప్రజలకు తెలపాల్సిన అవసరం ఉందన్నారు. పట్టణంలో భూగర్భ గ్యాస్ పైప్ లైన్ నిర్మాణంతో టీడీపీ హయాంలో నిర్మించిన సీసీ రోడ్లు ధ్వంసమయ్యాయని, అత్తిలి బ్యాచ్ ఎందుకు మౌనంగా ఉందో తెలియడం లేదన్నారు. గూడూరుకు రింగు రోడ్డు వేస్తామని కొంతమంది సీనియర్ నాయకులు పేర్కొన్నారని, గూడూరుకు రింగు రోడ్డెలా వేస్తారో, ఎన్ని వందల ఎకరాలు రైతుల నుండి తీసుకుంటారో, ఎంత పరిహారం చెల్లిస్తారో, ఎక్కడి నుండి ఎక్కడివరకూ రింగు రోడ్డు వేస్తారో ప్రకటిస్తే బాగుంటుందన్నారు. ఆలోచన లేని, అమలుకాని హామీలిస్తే నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. ఈ రాష్ట్రంలో వాస్తవాలను బయటపెట్టిన వారిని ఇబ్బందులు పెట్టే పరిస్థితులు ఉన్నాయని., నాకు భవిష్యత్తులో ఎటువంటి హాని కలిగినా కొందరి పేర్లను కేంద్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి అమిత్ షా సహాయ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లి ఉన్నానని చెప్పారు. వైకాపా నాయకులు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, జేనసేన, బిజెపి కూటమి విజయం తథ్యం అని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. అలాగే గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ గూడూరు నియోజకవర్గంలో ఎప్పుడూ కనివిని ఎరుగని రీతిలో ప్రజలు ఓట్లు వేసి గెలిపించుకుంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ దంపతులకు సన్మానం

**తేదేపా నాయకులు మల్లికార్జున్ రెడ్డి దంపతులు**



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)**తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తేదేపా నాయకులు మల్లికార్జున్ రెడ్డి నివాసంలో శనివారం తేదేపా బిజెపి జేనసేన కూటమి సులూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ దంపతులను తేదేపా నాయకులు మల్లికార్జున్ రెడ్డి నివాసంలో వారికి ఘనస్వాగతంపలుకుతూపుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ గెలుపొందుతారని శుభాకాంక్షలు తెలియజేశారు.

# చెన్నూరు లో బిజెపి భారీ రోడ్ షో

**- ఎన్డీఏకూటమి, అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి**

**- సైకో పాలనను తరిమికొట్టి కూటమిని గెలిపించాలి**



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** గూడూరు నియోజకవర్గం చెన్నూరు పట్టణంలో బిజెపి, నాయకులు మధిర సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపుకు మద్దతుగా భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షో లో ముఖ్య అతిథులుగా గూడూరు అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు,సంజీవనాయుడు పట్టణం యువ బిజెపి నాయకుడు కే దయాకర్ పాల్గొన్నారు.ఈ ప్రచారంలో నాయకులకు వాడవాడలో ప్రజలు మంగళహారతులతో, పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు.ఈ ప్రచారంలో బిజెపి అర్బన్ మండలాధ్యక్షులు బాలకృష్ణ నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి పుణ్య శ్రీనివాసరావు, మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం రాష్ట్రాన్ని అదోగతి పాలు చేశారని. విమర్శించారు.యువతకు 20లక్షలు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మోసపూరిత హామీలిచ్చి నిరుద్యోగ యువతకు అన్యాయం చేశారన్నారు.రాష్ట్రానికి విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు,దేశానికి ప్రధానిగా నరేంద్రమోడీలను గెల్పించుకోవాలంటే గూడూరు నియోజక వర్గ ఎమ్మెల్యేగా సునీల్ కుమార్ ను,ఎంపి గా వరప్రసాద్ రావులను భారీ మెజార్టీ తో గెలిపించుకోవాలని ఓటర్లను అభ్యర్థించారు. కూటమి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న సునీల్ కుమార్, వరప్రసాద్ రావు లకు చెన్నూరు పట్టణంలో భారీ ప్రజాదరణ ఉందని, అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారాన్నారు. రాష్ట్రంలో సైకో పాలన కొనసాగుతుందని ఆ పాలనకు చరమగీతం పాడి కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. ఈ రోడ్ షో ప్రచారంలో గూడూరు టౌన్ అధ్యక్షులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు, ఆల్ ఇండియా బిసి, ఎస్సీ, ఎస్టి, మైనారిటీ, సంక్షేమ అధ్యక్షులు మధిర సునీల్ కుమార్, గూడూరు పట్ట ణ బిజెపి యువ నాయకుడు కే దయాకర్, సీనియర్ నాయకుడు సంజీవ నాయుడు, రూరల్ మండలాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి ,ఓబిసి ఉపాధ్యక్షులు రావుల సీనయ్యగౌడ్, నాయుడుగూడూరు అర్బన్ మండలం ప్రధాన కార్యదర్శి ఉంది శ్రీనివాసరావు మండల పార్టీ బిజెపి అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, యువ నాయుకులు దయాకర్,పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, కటికాల సురేష్,రావుల సీనయ్య గౌడ్, ఓ బి సి టౌన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివ, టౌన్ ఓబిసి ఉపాధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్లు, బిజెపి సేన నాయకుడు సత్తిరెడ్డి, దాసరి ఆనందబాబు,గోవిందు శంకరయ్య దిలీఫ్ యాదవ్, చంద్ర ,పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్రంలో రాబోయే ఎన్నికల్లో సంకీర్ణ ప్రభుత్వం విజయం తథ్యం

**తిరుపతి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చింతామోహన్**



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** కేంద్రంలో రాబోయే ఎన్నికల్లో సంకీర్ణ ప్రభుత్వం విజయం సాధించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వచ్చిన వెంటనే దుగారాజ పట్టణం పోర్టు నిర్మాణం పనులు ప్రారంభిస్తామని తిరుపతి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చింతామోహన్ వెల్లడించారు.గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ తిరుపతి ఎంపీ అభ్యర్థి చింతామోహన్ ప్రచారం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో వైసిపి పార్టీలకు ప్రజాదరణ తగ్గిపోయిందని ప్రజల మార్పు కోరుకుంటున్నారని అన్నారు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని గెలిచిన వెంటనే దుగరాజ పట్టణం పోర్ట్ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు పోర్టు నిర్మాణం జరిగితే గూడూరు పట్టణం మహానగరంగా అభివృద్ధి చెందుతుందని లక్షలాది ఉద్యోగాలు వస్తాయని వెల్లడించారు ఈ ప్రచారంలో గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి రామకృష్ణారావు నాయకులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి పార్లమెంటులో ఓటు లేని నాయకులని కాదు స్థానికున్ని గెలిపించండి: ముస్తాక్



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** రామంతపూర్ డివిజన్ లో వివిధ కాలనీల లో ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశానుసారం నిర్వహించిన బైక్ ర్యాలీలో ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు రాగిడి లక్ష్మారెడ్డి, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ పేద పడుగు బలహీన వర్గాలకు అందించడం లేదని, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, మహిళలకు పింఛన్లు, మరెన్నో పథకాలను కాంగ్రెస్ పార్టీ తుంగలో తొక్కిందని, ఆరు గ్యారెంటీ ల దొంగ మాటలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని, బిజెపి పార్టీ నాయకులు మతాల పేరుతో, కులాల పేరుతో, ఓట్ల కోసం మన ముందుకు వస్తున్నారని, అలాంటి వారి మాటలు నమ్మొద్దని తెలంగాణ ప్రజల ఆశయాలు నెరవేరాలంటే పార్లమెంటులో బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు ఉండాలని, నాపై నమ్మకంతో కెసిఆర్ మల్కాజిగిరి పార్లమెంట్ టికెట్ ఇచ్చినందుకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని, ప్రజా సేవ కై ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నటువంటి మీ బిడ్డను ఆశీర్వదించాలని ఈ సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎం.డి. ముస్తాక్, శ్రీకాంత్ గౌడ్, జాంగిర్, గంధం నాగేశ్వరరావు, తిప్పని సంపత్, సంపత్ రావు,సూరం శంకర్, బోసాని పవన్ కుమార్, చాంద్ పాషా, కుమార్, కుతుబ్, అబేది,సిద్ధిక్, రబ్బానీ, హనీఫ్, వెంకటేష్, మధు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ నియోజకవర్గం లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం: మమ్మద్ అజార్



**అంబర్ పేట (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి టి.పద్మారావు విజయం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ అంబర్ పేట నియోజకవర్గం మైనార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ అజార్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుండి పార్టీ కొరకై ప్రజల కొరకై ఎంతో సేవ చేసిన పద్మారావు ని గుర్తించి సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ, బడుగు బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, అందరూ బీఆర్ఎస్ పార్టీ వైపు ఉన్నారని, దొంగ మాటలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలు మోసం చేసిందని, ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేక, కాంగ్రెస్ పార్టీ దొంగ ప్రమాణాలు చేస్తుందని, కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం చెందిందని, బిజెపి పార్టీ నాయకులు కల్లబొల్లి మాటలతో కులాల పేరుతో, మతాల పేరుతో ,ఓట్ల కోసం మన ముందుకు వస్తున్నారని, బిజెపి పార్టీ నాయకుడు సికింద్రాబాద్ నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని, సొంత పార్టీ నాయకులే పార్టీని వీడుతున్నారని, కిషన్ రెడ్డి మాటలు ఎవరు నియోజకవర్గం లో నమ్ముతలేరని, ఇంటింటి ప్రచారంలో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో పద్మారావు గౌడ్ ని గెలిపిస్తామని, కెసిఆర్ పాలనలో అందరికీ అన్ని పథకాలు అందాయని, ఇప్పుడున్న ఈ కాంగ్రెస్ పాలల్లో అంతా చీకటి మయమైందని, కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నీళ్ల మీద మాటలేనని, కారు గుర్తు పై ఓటు వేసి పద్మారావు గౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా ఈ సందర్భంగా మహమ్మద్ అజర్ అన్నారు.

## మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం: వినోద్ ముదిరాజ్



**ఉప్పల్ ( ప్రశ్న న్యూస్)** మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని పిసిసి కార్యవర్గ సభ్యుడు వినోద్ కుమార్ అన్నారు. రామంతపూర్ డివిజన్ లో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కై ప్రచార కార్యక్రమంలో భాగంగా నెహ్రూ నగర్, ఇంద్రనగర్, ఆర్టీసీ కాలనీ, ఓల్డ్ రామంతపూర్ లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపొందడం ఖాయమని, అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పడమే కాకుండా, రాష్ట్రంలో పేదలకు రాజీవ్ ఆరోగ్య పథకం కింద పది లక్షల రూపాయలను అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందని, బిజెపి, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కల్లబొల్లి మాటలు చెబుతూ ఓట్ల కోసం మన ముందుకు వస్తున్నారని,10 సంవత్సరాల బీఆర్ఎస్ పరిపాలనలో దోచుకొని దాచుకున్నదే కాకుండా, తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని, బిజెపి పార్టీ నాయకులు కులాల పేరుతో, మతాల పేరుతో, ప్రాంతాల పేరుతో, ఓట్లు అడుగుతారు,తప్ప పది సంవత్సరాల పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదని, జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని, ప్రధానమంత్రి గా రాహుల్ గాంధీ కావడం ఖాయమని, మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధు, శ్రీకర్, సిద్దు అనిల్, మల్లేష్, గణేష్ ,పాండు, కార్తీక్, తదితరులు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నర్సింగ్ సిబ్బంది సేవలు అద్వితీయం





**నాచారం (ప్రశ్న న్యూస్)** మే 12న ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏట మే12 న నిర్వహిస్తారని వైద్యరంగంలో కీలకమైన నర్సు వృత్తికి గౌరవాన్ని, హుందాతనాన్ని తీసుకొచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టిన రోజు సందర్భంగా ఈ అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా జరుపు కుంటారని ఈఎస్ఐ ఆస్పత్రి ఆర్ఎంఓ1 డాక్టర్. రజ్వంత్ తెలిపారు. నాచారంలోని ఈఎస్ఐ ఆస్పత్రిలో అత్యంత ఘనంగా నిర్వహించిన ఇంటర్నేషనల్ నర్సెస్ డే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గోన్న ఆయని మాట్లాడుతు ప్రజల ఆరోగ్యరక్షణలో నర్సులు అందించిన తోడ్పాటును ఈ దినోత్సవం నాడు గుర్తుచేసుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గోన్న పలువురు మాట్లాడుతు నర్సుల సేవాభావాన్ని, ఉద్యోగ భాద్యతల నిర్వాహణలో గల చిత్తశుద్దిని కొనియాడారు.

### నర్సింగ్ డే చరిత్ర

1820 మే12 న ఫ్లోరెన్స్ నైటింగేల్ , ఇటలీలో జన్మించింది.1853న లండన్ లోని ఓ స్త్రీల ఆస్పత్రిలో సూపరిండెంట్‌గా చేరిన నైటింగేల్,1854లో క్రిమియా యుద్ధంలో టర్కీలో గాయపడిన సైనికులకు సేవలు చేయడానికి నర్సుల బృందాన్ని తీసుకొని వెళ్ళింది.1859లో నోట్స్ ఆన్ నర్సింగ్ అనే పుస్తకాన్ని ప్రచురించిన నైటింగేల్, ప్రపంచంలోనే మొదటి నర్సుల శిక్షణ కాలేజీని కూడా స్థాపించింది. నైటింగేల్ సేవలను గుర్తించిన ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ నర్సెస్ సంస్థ 1965 నుండి నైటింగేల్ పుట్టినరోజైన మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా ప్రకటించారు.

### భారత్ లో నర్సింగ్ దినోత్సవం

ఈ రోజున, నర్సింగ్ విభాగంలో దేశ వ్యాప్తంగా విశేష సేవలందించిన నర్సులకు భారతదేశ రాష్ట్రపతి నేషనల్ ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డులను అందిస్తున్నారు.1973లో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రవేశపెట్టిన ఈ అవార్డులో భాగంగా కేంద్ర, రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంత, స్వచ్ఛంద సంస్థల్లో విశిష్ట సేవలందించిన నర్సులకు ఒక పతకం, ప్రశంసాపత్రము, జ్ఞాపికతోపాటు 50వేల రూపాయిల నగదు బహుమతిని బహుకరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సరిత, టిజిడిఏ ప్రదాన కార్యదర్శి. కా. సరోజా, తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ సూరజ్ బాను ఆస్పత్రి బ్రాంచ్ అధ్యక్షులు, ప్రీతి, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 1 సీతామహలక్ష్మీ, ఈ. పద్మ, వేణుకుమార్ తో పాటు పలువురు రెగ్యులర్ నర్సింగ్ సూపరింటెండెంట్స్ అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గోన్నారు.

# డ్వాక్రా, రైతు రుణమాఫీలు చేశారా

**కాకినాడ :** 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేశానని చెప్పుకునే చంద్రబాబు రైతు, డ్వాక్రా రుణాలు మాఫీ చేశారా? అని ఏపీ సీఎం జగన్ అన్నారు. కైకలూరులో నిర్వహించిన ప్రచార సభలో సీఎం జగన్ పాల్గొన్నారు. కార్యకర్తలు, అభిమానులు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబుపై ప్రశ్నల వర్షం కురిపించారు. మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను నెరవేర్చామని, జగన్ కు ఓటేస్తే పథకాలన్నీ కొనసాగుతాయని ఆయన అన్నారు. ఐదేళ్లు లంచాలు, వివక్ష లేకుండా సంక్షేమ పథకాలు అందించామన్నారు. 'రైతులకు 9 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నాం. రూ. 2 లక్షల 70 వేల కోట్లను డీబీటీ ద్వారా సంక్షేమ పథకాలు అందించాం. ఇంటి వద్దకే పౌరసేవలు, పెన్షన్ వస్తుంది. రాబోయే ఐదేళ్లలో ఇంటింటా అభివృద్ధి' అని ఆయన అన్నారు.సాధ్యంకాని హామీలతో చంద్రబాబు మేనిఫెస్టో ఇచ్చారని, పొరపాటున చంద్రబాబును నమ్మడం అంటే.. కొండ చిలువ నోట్లో తల పెట్టడమే అని ఆయన అన్నారు. చంద్రబాబు పేరు చెబితే ఆయన చేసిన ఒక్క మంచి పనైనా గుర్తొస్తుందా..? అని ఎద్దేవా చేశారు. రాబోయే ఐదేళ్ల ఇంటింటి అభివృద్ధి, పథకాల కొనసాగింపును నిర్ణయించేవే ఈ ఎన్నికలు అని ఆయన అన్నారు.గత ఐదేళ్ల కాలంలో విప్లవాత్మక పాలన అందించామన్నారు. ప్రభుత్వ స్కూళ్ల రూపు రేఖలు మార్చామన్నారు. నాడు నేడు పథకంతో ప్రభుత్వ స్కూళ్లన్నిటినీ అభివృద్ధి చేశామన్నారు. పేదలకు ఇళ్ల పట్టాలిచ్చామన్నారు. అది కూడా మహిళల పేరు మీద ఆ పట్టాలిచ్చామని ఆయన చెప్పారు. రైతు బీమా, రైతు భరోసా వంటి పథకాలను రైతుల కోసం అమలు చేస్తున్నామన్నారు. 9 గంటల పగటి పూట విద్యుత్ ను సరఫరా చేస్తున్నామన్నారు. స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు పథకాలు తీసుకొచ్చామని ఆయన చెప్పారు.ఈ ఎన్నికలు పేదలు, పెత్తందారుల మధ్య జరుగుతున్న ఎన్నికలని ఆయన అన్నారు. వృద్ధుల పెన్షన్ పంపిణీ విషయంలో చంద్రబాబు అడ్డుపడుతున్నారన్నారు. అదేవిధంగా మహిళలకు సంబంధించిన పథకాలలో కూడా ఢిల్లీ వాళ్లతో కలిసి చంద్రబాబు కుట్రలు పన్నారన్నారు. అదేవిధంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ విషయంలో చంద్రబాబు, కూటమి నేతలు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కాగా, నంద్యాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న చంద్రబాబు.. సీఎం జగన్ పై తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ విషయంలో కూడా ఆయన జగన్ పై ఫైరయ్యారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే దానిని రద్దు చేస్తామన్నారు

## కలెక్టరేట్‌లో మూడో విడత ర్యాండమైజేషన్




**ఒంగోలు** ఎన్నికల నిర్వహణలో భాగంగా మూడో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ల సమక్షంలో కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి .ఏ.ఎస్. దినేష్ కుమార్ శనివారం ప్రకాశం భవనములో నిర్వహించారు.

పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వహించడానికి ఇప్పటికే పీ.ఓ.లు, ఏ.పీ.ఓ.లు, ఓ.పి.ఓ.లతో ప్రత్యేక టీములను అధికారులు ఏర్పాటు చేశారు. ఈ టీములను పోలింగ్ కేంద్రాల వారీగా కేటాయించడానికి ఈ మూడో విడత ర్యాండమైజేషన్ నిర్వహించారు. దీని ప్రకారమే డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి వీరికి పోలింగ్ సామాగ్రి ఇచ్చి ఆయా పోలింగ్ కేంద్రాలకు పంపిస్తారు. ఈ కార్యక్రమంలో జనరల్ అబ్జర్వర్లు . అరవింద్ కుమార్ చౌరాసియా, .మయూర్ కె. మెహతా, డిఆర్ఓ ఆర్.శ్రీలత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పవన్ మాటలు విడ్డూరం

**విజయవాడ** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విజయవాడ పశ్చిమలో వారాహి విజయభేరి యాత్రపై వైసీపీ నేత పోతిన మహేశ్ స్పందించారు. ఆయన మాట్లాడుతూ 30కోట్లకి పవన్ కళ్యాణ్, ఎన్డీఏ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరికి టికెట్ అమ్ముకున్నారని అన్నారు. సుజనా చౌదరి ఢిల్లీలో బాగా మాట్లాడితే పవన్ కళ్యాణ్ ఏం చేస్తారని ప్రశ్నించారు. కొత్త తరం నాయకులను తయారు చేస్తానని పవన్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.

## ఎన్నికల విధులు కేటాయించబడిన పోలింగ్ సిబ్బంది గైర్హాజరైనచో ఎన్నికల నిబంధనల మేరకు క్రమ శిక్షణ చర్యలు తప్పవు

**కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్**






**తిరుపతి:** పోలింగ్ సిబ్బంది మూడవ దఫా ర్యాండమైజేషన్, మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ ఈసిఐ నిర్దేశిత వెబ్సైట్ నందు సార్వత్రిక ఎన్నికలు 2024 సాధారణ పరిశీలకులు ఉజ్వల్ కుమార్ ఘోష్, కే.జ్యోతి (వర్చువల్ గా హాజరయ్యారు) గారి సమక్షంలో మరియు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల సమక్షంలో పకడ్బందీగా పూర్తి అయిందని, తద్వారా ఎన్నికల పోలింగ్ విధులు కేటాయించబడిన పోలింగ్ సిబ్బంది వారికి కేటాయించబడిన నియోజక వర్గ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో రేపు ఉదయం 7.30 గం.లకు తప్పక హాజరు కావాలని, ఎలాంటి మినహాయింపు లేదని, హాజరు కాని పక్షంలో ఎన్నికల నిబంధనల మేరకు క్రమ శిక్షణ చర్యలు తప్పవని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

శనివారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఎన్నికల కమిషన్ సూచనల మేరకు నిర్దేశిత వెబ్సైట్లో డిఈఓ లాగిన్ నందు పోలింగ్ సిబ్బంది మూడవ దఫా ర్యాండమైజేషన్, మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ ఈసిఐ నిర్దేశిత వెబ్సైట్ నందు సార్వత్రిక ఎన్నికలు 2024 సాధారణ పరిశీలకులు కే.జ్యోతి సమక్షంలో మరియు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల సమక్షంలో పకడ్బందీగా చేపట్టి పారదర్శకంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు.అసెంబ్లీ కి సంబంధించిన ఏడు నియోజకవర్గాలకు, తిరుపతి పార్లమెంటు నియోజక వర్గానికి సంబంధించిన ప్రిసైడింగ్ అధికారులు 2430, సహాయ ప్రిసైడింగ్ అధికారులు 2444, ఇతర పోలింగ్ సిబ్బంది 9895 మంది రిజర్వ్ తో మొత్తం కలిపి 14769 మందిని, మైక్రో అబ్జర్వర్లు 1036 మంది రిజర్వ్ తో కలిపి వారి వివరాలను ఔఎఅ సాఫ్ట్ వేర్ నందు ఆన్లైన్ ద్వారా ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. తద్వారా ఎన్నికల పోలింగ్ విధులు కేటాయించబడిన సిబ్బంది, మైక్రో అబ్జర్వర్లు వారికి కేటాయించబడిన నియోజక వర్గ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో రేపు ఉదయం 7.30 గం.లకు తప్పక హాజరు కావాలని, హాజరు కాని పక్షంలో ఎన్నికల నిబంధనల మేరకు క్రమ శిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ పెంచల కిషోర్, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి చంద్రశేఖర్ నాయుడు, ఐ.టి నోడల్ అధికారి వేంకటేశ్వర రావు, తదితర అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యకర్తలే నిజమైన దేశభక్తులు

**- కొండాసంగీతారెడ్డి.**

**రంగారెడ్డి** భారతీయ జనతా పార్టీ కార్యకర్తలే నిజమైన దేశ భక్తులన్నారు కొండా సంగీతారెడ్డి. ఈరోజు ఉదయం ఆమె రాజేంద్రనగర్ నియోజకవర్గంలోపర్యటించారు.నార్సింగిలోని గేటెడ్ కమ్యూనిటీలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురుబీజేపీలో చేరారు. వారికి కొండా సంగీతారెడ్డి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూ..నరేంద్ మోదీ,చతురత,సాహసోపేతనిర్ణయాలతో ఇవాళ భారతదేశంలో ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారిందన్నారు. మరోసారి ప్రజలంతా మోదీ సర్కారు ఏర్పాటుకు కృషి చేసి దేశాభివృద్ధిని కొనసాగించడంలో భాగం కావాలన్నారు. కొండావిశ్వేశ్వర్ రెడ్డిని బీజేపీ నాయకులు, కార్యకర్తల బలంతోవిజయంసాదించబోతున్నారని, ఆయనగెలిచిన వెంటనేకార్యకర్తలకు మంచి సంక్షేమపథకాలనుఅందిస్తారని సంగీతారెడ్డి చెప్పారు. ఈకార్యక్రమంలోరాజేంద్రనగర్నియోజకవర్గ బీజేపీముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో బీజేపీ గడప గడప కార్యక్రమం

**రంగారెడ్డి** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో జిల్లా ఉపాధ్యక్షుడు నందకిషోర్ గుప్తాఆధ్వర్యంలో బిజెపి గడప గడపకు ప్రచారం, ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలే ప్రజల వద్దకు చేరాయి ప్రజలు మోదిని గుర్తించారు భారీ మెజార్టీతో మోదీ గెలవడం ఖాయం అన్నారు. 50 ఏళ్లు చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరు ప్రకటించ లేదు అంటూ ఎద్దేవ చేశారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూన్నారు. కొండ విశ్వేశ్వర్ రెడ్డి వంశపారంపరంగా రాజకీయ అనుభవంతో ప్రజాసేవలను ఎదిగిన కుటుంబమని మచ్చలేని మనిషి అంటూ ఆయనకు ఓటు వేసి భారీ మెజార్టీతో పార్లమెంటుకు పంపిస్తే కేంద్రమంత్రి అవుతారన్నారు. కేంద్రంలో మోడీ ప్రధానమంత్రి కావాలంటే మన ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి కీ ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.


## మసీదులో ప్రార్ధనలకు ఆటంకం.... కేసు నమోదు చేసిన పోలీసులు

**హైదరాబాద్** ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, అతని అనుచరులపై బోరబండ పోలీస్టేషన్లో కేసు నమోదు అయింది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు ఈనెల తొమ్మిదో తారీఖున బోరబండ సైట్ వన్ లో ఉన్న మజీద్- ఈ -గౌసియా-ఆజం సమీపంలో స్థానిక బిఆర్ ఎస్ నాయకులు విజయ్ సింహ, బైక్ రమేష్ లు ఎమ్మెల్యే మాగంటి గోపిన సూచనలతో పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలను పోగేశారు. ఈ సందర్భంగా అదే సమయానికి టిఆర్ఎస్ శ్రేణులు మొత్తం మసీదు ప్రాంతంలో పెద్ద ఎత్తున బ్యాండ్, స్పీకర్స్ ఉపయోగించారు. అనంతరం మసీదులో ప్రార్థనలు జరుగుతున్న సమయంలోనే పార్టీ కండువాలతో లోపలికి ప్రవేశించి చిల్లాకు పూలమాలలు సమర్పించారు. దీంతో బోరబండ పోలీసులు ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, విజయసింహ, బైక్ రమేష్ లపై కేసు నమోదు చేశారు.

## జాతీయ రహదారిపై భారీగా పెరిగిన వాహన రద్దీ

**నందిగామ** జాతీయ రహదారిపై భారీగా వాహన రద్దీ పెరిగింది సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం నుండి ఓట్లు వేసేందుకు ఆంధ్ర ప్రాంతానికి భారీగా ఓటర్లు తరలి రావడంతో జగ్గయ్యపేట, కీసర టోల్ ప్లాజా వద్ద భారీగా వాహన రద్దీ పెరిగింది. నేడు రేపు సెలవు దినం కావడంతో అధికంగా వాహన రద్దీ ఉండే అవకాశం ఉందంటున్న టోల్ ప్లాజా సిబ్బంది.

## కొత్త ప్రక్రియలతో ఆస్తమాను ఇలా అధిగమించవచ్చు..!



ఆస్తమా అదుపు చేయడానికి మందులు, స్టెరాయిడ్స్, ఇన్‌హేలర్స్ వంటి సంప్రదాయ మందులు వాడటం మామూలే. ఇప్పటికీ ఇవి అందుబాటులో ఉన్నాయి. అయితే మరికొన్ని కొత్త కొత్త ప్రక్రియల ద్వారా ఆస్తమాను అదుపు చేయడం ఇప్పుడు మరింత తేలికగా మారింది. ఈ కొత్త ప్రక్రియలను తెలుసుకుందాం. తీవ్రమైన ఆస్తమా వ్యాధిగ్రస్తులకు ఇప్పుడు బ్రాంకియల్ థర్మోప్లాస్టీ, బయలాజిక్ మెడిసిన్ అనే రెండు ఆధునిక చికిత్స ప్రక్రియలు అందుబాటులోకి వచ్చాయి. వీటి సహాయంతో ఆస్తమా కాస్తంత తీవ్రమైన సమస్యగా ఉన్నవారు కూడా సాధారణ జీవితం గడపడం సాధ్యమవుతుంది. బ్రాంకియల్ థర్మోప్లాస్టీ ప్రక్రియలో ఒక ప్రత్యేకమైన పరికరం సహాయంతో శ్వాసనాళపు గోడల్ని వేడి చేస్తారు. ప్రోబ్ అనే పరికరాన్ని బ్రాంకోస్కోప్ సహాయంతో లోపలికి పంపుతారు. అది అక్కడ వేడిమిని వెలువరిస్తుంది. ఆ వేడిమి తో శ్వాసమార్గంలో చేరిన అదనపు మ్యూకస్‌ను తొలగిస్తుంది. ఫలితంగా శ్వాస తీసు కునే నాళం విశాలంగా తెరుచుకుంటుంది. దాంతో హాయిగా శ్వాస పీల్చుకోవడం సాధ్యపడు తుంది. ఈ ప్రక్రియను మూడు వారాల పాటు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ మూడు దఫాల చికిత్స పూర్తయ్యేసరికి తీవ్రమైన ఆస్తమా వ్యాధి లక్షణాలు బాగా తగ్గిపోతాయి. మంచి ఉపశమనం దొరుకుతుంది.

జీవననాణ్యత గణనీయంగా పెరగడంతో పాటు, ఆస్తమా అటాక్స్ తగ్గుతాయి. దాంతో ఆసుపత్రిలో చేరాల్సిన అవసరాలూ తగ్గుతాయి. ఈ చికిత్స ఫలితాలు చాలా కాలం... అంటే దాదాపుగా ఎనిమిదేళ్లు ఉంటాయి. ఇన్‌హేలర్స్ వాడినప్పటికీ పెద్దగా ప్రయోజనం కనిపించని, పద్ధెనిమిదేళ్లు పైబడిన యుక్తవయస్కులైన బాధితులకు ఎవరికైనా ఈ చికిత్స అందించవచ్చు. అలాగే ఇప్పుడు బయోలాజిక్ మెడిసిన్స్ అనే కొత్తరకం మందులు కూడా అందుబాటులోకి వచ్చాయి. ఆస్తమా వ్యాధిగ్రస్తుల్లో శ్వాసనాళాల వాపు కారణంగా ఆ నాళాలు సన్నబడతాయి. ఆ వాపును ఈ మందులు తగ్గించడం ద్వారా ఆస్తమాను అదుపు చేస్తాయి.

# కోట్ల విలువైన సరుకు

ఎన్నికల సందర్భంగా వాహనాల తనిఖీల్లో భాగంగా రూ.2.07 కోట్ల విలువ చేసే గోవా లిక్కర్‌ను సీజ్ చేశారు. జాతీయ రహదారి 44లో మహబూబ్‌నగర్ జిల్లా బాలనగర్ ఎక్స్ రోడ్ వద్ద 10వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో వాహనాల తనిఖీల్లో భాగంగా ఏపీకి అక్రమంగా తరలిస్తున్న మద్యం వాహనాన్ని సీజ్ చేశారు. అడ్డాకులకు చెందిన ఎస్ఐపీ శ్రీనివాస్ ఇచ్చిన సమాచారం మేరకు.. డీసీఎంలో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్నారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ కమలాసన్ రెడ్డి అదేశాల మేరకు వచ్చిన పక్కా సమాచారంతో జడ్చర్లకు చెందిన ఎక్సైజ్ సీఐ, బాలనాగర్ ఎస్సై సిబ్బంది కలిసి వాహనాన్ని పోలీసుల సహకారంతో పట్టుకున్నారు. గోవాకు చెందిన జి. జాకప్‌తో పాటు హెల్పర్‌ను అదుపులోకి తీసుకుని మద్యం తరలిస్తున్న డీసీఎం వ్యాన్‌ను సీజ్ చేశారు. ఈ మద్యం గోవా నుంచి విశాఖపట్నం తరలిస్తున్నట్లు నిందితులు తెలిపారు. 48 బాక్స్‌ల్లో ఉన్న మొత్తం 2000 (1200o800) బాటిళ్లు.. మొత్తంగా 17,280 లీటర్ల రాయల్ బ్లూ, రాయల్ క్విన్ బ్రాండ్లకు చెందిన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మద్యం విలువ అక్షరాలా.. 2 కోట్ల 7 లక్షల 36 వేల విలువ ఉంటుందని అధికారులు తెలిపారు.

# హైదరాబాద్ టు ఏపీ వరుస కట్టిన ఓటర్లు

ఉండాలన్న కోరిక ..ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు ఇలా అనేక రకాలుగా ఓటర్లు తమ హక్కును వినియోగించుకునేలా ప్రభావితం చేస్తాయి. ఈ సారి మరీ ఎక్కువగా ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లి ఓటు వేయాలనుకునేవారి సంఖ్య ఎక్కువగా ఉంది. అందుకే హైదరాబాద్ నుంచి రైళ్లు, బస్సులు, విమానాలు అన్నీ ఫుల్ అయిపోయాయి.

## హైదరాబాద్ లో లోక్ సభ పోలింగ్‌పై ప్రభావం

గ్రేటర్ పరిధిలో సుమారు 40 లక్షలమంది సీమాంధ్రులు నివసిస్తున్నారని అంచనా. గ్రేటర్ పరిధి అంటే హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్ గిరి, చేవెళ్లతో పాటు కొంతవరకు మెదక్ పార్లమెంటు పరిధి కూడా వస్తుంది. 2014 వరకు ఎన్నికలు ఉమ్మడి రాష్ట్రంలో రెండు విడతలుగా జరిగేవి. ఓ సారి తెలంగాణలో మరోసారి ఏపీలో జరిగేవి. అంటే తెలంగాణలో ఓటేసిన వారు తర్వాత విడతలో ఏపీలో జరిగే ఎన్నికల్లోనూ ఓటేసేవారు. రెండు ఓట్లు నమోదు చేసుకున్న వారిలో అత్యధికులు ఇదే పని చేసేవారు. అయితే ఇలా జరుగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తడంతో ఒకే రోజు పోలింగ్ నిర్వహించడాన్ని ఓ పరిష్కారంగా భావించింది ఈసీ. కానీ తెలంగాణలో ముందస్తు ఎన్నికలు వచ్చాయి. తర్వాత ఏపీలో జమిలీ ఎన్నికలు తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు వచ్చాయి.

## సొంతూళ్లలోనే ఓటు ఉంచుకుంటున్న వారు ఎక్కువగా శ్రామికులే

ఈసారి 13వతేదీన తెలంగాణాలో పార్లమెంటు ఎన్నికలు, ఏపీలో అసెంబ్లీతో పాటు పార్లమెంటు ఎన్నికలు కూడా జరుగుతున్నాయి. అందుకనే తెలంగాణాలోని సీమాంధ్ర జనాలు తెలంగాణా పార్లమెంటు ఎన్నికలను వదిలేసి ఏపీలో జరగబోయే రెండు ఎన్నికలపైనే ఎక్కువగా దృష్టిపెట్టినట్లు అర్థమవుతోంది. ఎందుకంటే ఏపీ ఎన్నికలు సింగిల్ లైన్ మీదే జరుగుతున్నాయి. జగన్మోహన్ రెడ్డికి మరో చాన్స్ ఇవ్వాలా చంద్రబాబుకు మళ్లీ రాష్ట్రాన్ని అప్పగించాలా అన్నదానిపైనే ఓటింగ్ జరుగుతోంది. తెలంగాణా, ఏపీలో పార్లమెంటు ఎన్నికలు కామన్ అయినా ఏపీలో అదనంగా అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతుండటమే తెలంగాణాలోని సీమాంధ్రులను ఎక్కువగా ఆకర్షిస్తోంది. ఎలాగైనా ఓటు వేయాలని సొంతూళ్లకు తరలిపోతున్నారు.

## ఎన్ని డబుల్ ఓట్లు ఉన్నాయన్నదానిపై లేని లెక్క

తెలంగాణా, ఏపీలో డబుల్ ఓట్లపై చాలా అనుమానాలు ఉన్నాయి. రెండు రాష్ట్రాల్లోను డబుల్ ఓట్లు లక్షల్లో ఉన్నాయని తీసేయాలని టీడీపీ, వైసీపీ ఈసీకి ఫిర్యాదు చేశాయి. ఎన్నికల సన్నాహాలపై సమీక్షకు ఏపీకి వచ్చిన ప్రధాన ఎన్నికల కమీషనర్ రాజీవ్ కుమా రెండు చోట్ల ఓట్లుండటం క్రిమినల్ నేరం కిందకు వస్తుందని హెచ్చరించారు. డబుల్ ఓట్లున్న వాళ్ళంతా స్వచ్ఛంధంగా ఒకచోట ఓటును వదులుకోవాలని అప్పీల్ చేశారు. నిజానికి ఓటుకు ఆధార్ లింక్ చేసిన తర్వాత డబుల్ ఓట్ల సమస్య చాలా వరకూ తీరిపోయింది. ఆధార్ కు లింక్ చేసిన ఓటర్లు రెండో ఓటును నమోదు చేసుకోవడానికి అవకాశమే లేకుండా పోయింది. ఎక్కడో ఒక్క చోట మాత్రమే ఓటు ఉంచుకునేలా అధికారులు చూశారు. ఓ రకంగా డబుల్ ఓటర్ల సంఖ్య తక్కువే అన్న అభిప్రాయం ఉంది. అంటే ఓటింగ్ పై పెద్దగా ప్రభావం పడనట్లే అర్థం చేసుకోవచ్చు.

## గ్రేటర్ లో ఎప్పుడూ తక్కువ ఓటింగ్

నిజానికి గ్రేటర్ లో ఏ ఎన్నిక జరిగినా ఓటింగ్ తక్కువగానే ఉంటుంది. ఏపీలో ఎన్నికలు లేకపోయి నా తెలంగాణఅసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ ఓటింగ్ యాభై శాతం కూడా దాట లేదు. ఏపీ లో ఎన్నికలు జరుగుతున్నా ఓటింగ్ ఆ స్థాయిలోనే ఉంటుంది కానీ తగ్గదని కొంత మంది అంచనా వేస్తున్నారు.

# తరవాతి ప్రధాని అమిత్ షాయే

నంబర్ 2గా ఉన్న అమిత్ షా తదుపరి ప్రధానమంత్రి అవుతారనే ఊహాగానాలు బీజేపీ వర్గాల్లో వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నేషనల్ కన్వీనర్ కూడా ఇదే ప్రశ్నను లేవనెత్తారు. బీజేపీ తన సంప్రదాయానికి కట్టుబడి ఉండి నరేంద్ర మోదీని ప్రధాని పదవి నుంచి తప్పిస్తుందా లేదా అని ప్రశ్నించారు. అంతేకాకుండా నరేంద్ర మోదీ తర్వాత బీజేపీలో ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరు అని కూడా అడిగారు. ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థి ఎవరు అని బీజేపీ నేతలు అడుగుతున్నారని.. కానీ ఎన్డీఏ అధికారంలోకి వస్తే నరేంద్ర మోదీకి 75 ఏళ్లు దాటిన తర్వాత ప్రధాని ఎవరు అని ప్రశ్నించారు. 2025 సెప్టెంబర్ 17 వ తేదీతో నరేంద్ర మోదీకి 75 ఏళ్లు పూర్తవుతాయని పేర్కొన్న కేజ్రీవాల్ ఒకవేళ తిరిగి బీజేపీ అధికారంలోకి వస్తే ఆ తర్వాత పీఎం ఎవరని ప్రశ్నించారు. బీజేపీ గత చరిత్ర చూస్తే ఎల్‌కే అద్వానీ, మురళీ మనోహర్ జోషి, సుమిత్రా మహాజన్, యశ్వంత్ సిన్హా లాంటి బీజేపీ అగ్రనేతలు రాజకీయాల నుంచి పక్కకు తప్పుకున్న విషయాన్ని కేజ్రీవాల్ గుర్తు చేశారు. ఈ క్రమంలోనే మరోసారి బీజేపీ గెలిచి అధికారంలోకి వస్తే మొదటి రెండు నెలల్లోనే ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు రాజకీయ భవిష్యత్ లేకుండా చేస్తారని పేర్కొన్నారు. అంతేకాకుండా అమిత్ షాను ప్రధానమంత్రిని చేస్తారని తెలిపారు. ఇప్పుడు అమిత్ షా పేరు చెప్పి నరేంద్ర మోదీ ఓట్లు అడుగుతున్నారా అని అడిగారు అయితే మోదీ గ్యారెంటీలను అమిత్ షా నెరవేరుస్తారా అని ప్రశ్నించారు. అయితే కేజ్రీవాల్ అడిగిన ప్రశ్నలకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సమాధానం చెప్పారు. మూడోసారి బీజేపీ అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ఉంటారని తెలిపారు. అంతేకాకుండా ప్రధానిగా 5 ఏళ్ల పాటు మోదీనే ఉంటారని స్పష్టం చేశారు. తాము ఎవరం నరేంద్ర మోదీని భర్తీ చేయలేమని తెలిపారు. అంతేకాకుండా నరేంద్ర మోదీ మూడోసారి గెలిస్తే యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను మార్చేస్తారని కేజ్రీవాల్ చేసిన ఆరోపణలను అమిత్ షా ఖండించారు.

# అధికారం కోసం ఎంతకైనా తెగిస్తారు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అధికారం కోసం సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎంతకైనా తెగిస్తారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ మాదిరిగానే రేవంత్ రెడ్డి ప్రమాదకారి అని హెచ్చరించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అబద్ధాలు ఆడటంలో వీరిద్దరూ ఆరితేరారన్నారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలను ఇంటిపేరుగా మార్చుకుందని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏదీ అమలు కాలేదన్నారు. తన 100 రోజుల పాలన రెఫరెండమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారని... కానీ దేనిపైనో చెప్పాలన్నారు. కాంగ్రెస్ అవినీతి పైనా? ఆర్ ఆర్ ట్యాక్స్ పైనా? లేక ఆరు గ్యారెంటీల అమలుపై రెఫరెండమా? చెప్పాలని నిలదీశారు. దేశభక్తి, ధర్మబద్ధ పాలనకు ప్రజలు అండగా ఉండాలని ఆయన కోరారు. అబద్ధాలతో కాంగ్రెస్ ఏడు దశాబ్దాలుగా రాజకీయం చేస్తోందని విమర్శించారు. భద్రతా బలగాలపై కాంగ్రెస్ పార్టీకి ఏనాడూ నమ్మకం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నన్ని రోజులు ఆ పార్టీ చేతకానితనం, అసమర్థత కారణంగా పాకిస్థాన్ దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేయలేకపోయామన్నారు. కానీ మోదీ హయాంలో భారత్ బలపడిందన్నారు. చెరు ప్రాంతానికి గోదావరి జలాలు రావాలన్నా, మెట్రో రైలు రావాలన్నా కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. మాదిగల వర్గీకరణతో పాటు ముదిరాజులను బీసీ-డీ గ్రూప్ నుంచి బీసీ-ఏ గ్రూప్ లోకి మార్చాలన్నా కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు రేవంత్. రిజర్వేషన్లు తొలగిస్తామని బీజేపీ అగ్రనేతలు చెబుతున్నారని, రాజ్యాంగాన్ని సైతం మార్చే యోచనలో బీజేపీ ఉందని ఆరోపించారు. యువతకు ఉద్యోగాలు రావాలన్నా, ఉపాధి అవకాశాలు పెరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా రాష్ట్రానికి వచ్చినా కొత్త ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వకపోగా, ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నం మాత్రం చేశారని విమర్శించారు.

## రైతు రుణమాఫీ చేస్తాం.. సీఎం రేవంత్ భరోసా

రైతులకు రుణమాఫీ చేసి వారి రుణం తీర్చుకుంటానని రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం నిర్లక్ష్యంతో రంగారెడ్డి జిల్లా వెనుకబడిందని, అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులు నెగ్గాలన్నారు. వికారాబాద్ జిల్లా తాండూరులో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జనజాతర సభలో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీతో కలిసి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పాలమూరు రంగారెడ్డిని చేపట్టింది కాంగ్రెస్ పార్టీ అని, కానీ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును బీఆర్ఎస్ పార్టీ నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఎన్నిసార్లు అడిగినా పాలమూరు ప్జాజెక్టుకు కేంద్రంలోని బీజేపీ సర్కార్ జాతీయ హోదా ఇవ్వలేదని ఆరోపించారు. చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపించాలని ప్రజలను రేవంత్ రెడ్డి కోరారు. పార్లమెంట్ లో మన బలం పెరిగితే ప్రాజెక్టులకు జాతీయ హోదా, తెలంగాణ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. రైల్వే కోచ్, ఐటీఐఆర్ కారిడార్, బయ్యారం ఉక్కు కర్మాగారం అడిగినా కేంద్రం ఇవ్వలేదన్నారు. రైతు భరోసా కింద రూ.7500 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం నిధులు ఇవ్వలేదు, కాలేజీలు ఇవ్వలేదు, ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వలేదని, కేంద్రం తెలంగాణకు కేవలం గాడిద గుడ్డు ఇచ్చిందంటూ రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# వంగా గీతను గెలిపిస్తే డిప్యూటీ సీఎం

చేశారు. చంద్రబాబును నమ్మడం అంటే కొండ చిలువ నోట్లో తలపెట్టడమేనన్నరు. కూటమికి ఓటేస్తే పథకాలన్నిటింకీ ముగింపే. 2 లక్షల 70 వేల కోట్ల రూపాయలు నేరుగా ప్రజల ఖాతాల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం జమ చేసింది. రాబోయే ఐదేళ్ల ఇంటింటి అభివృద్ధి, పథకాల కొనసాగింపును నిర్ణయించే ఎన్నికలు. ఐదేళ్లు లంచాలు, వివక్ష లేకుండా సంక్షేమ పథకాలు అందించాం. ఇంటి వద్దకే పెన్షన్, పౌరసేవలు, పథకాలు ఇస్తున్నామన్నారు. సాధ్యంకాని హామీలతో చంద్రబాబు మేనిఫెస్టో ఇచ్చారని పొరపాటున బాబుకు ఓటు వేస్తే ప్రజలు మోసపోయినట్టేనని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.

## మేనిఫెస్టోను పవిత్ర గ్రంధంగా భావించి అమలుచేశాం

2 లక్షల 31 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించి 99 శాతం హామీలు అమలు చేశామని జగన్ తెలిపారు. గతంలో ఎప్పుడైనా ఈ పథకాలు చూశారా. అక్కాచెల్లెమ్మల పేరుపై 31 లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చామన్నారు. రైతులకు పగటిపూటే 9 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. విత్తనం నుంచి పంట కొనుగోలు వరకు రైతన్నకు తోడుగా ఉన్నాం. డ్రైవర్ అన్నదమ్ములకు వాహనమిత్ర, నేతన్నలకు నేతన్న నేస్తం. జగనన్న తోడు, చేదోడుతో చిరు వ్యాపారులకు తోడుగా నిలిచామని గుర్తు చేశారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ మంచిదే

“ల్యాండ్ టైటిలుగా యాక్ట్ విపరీతంగా దుష్ప్రచారం చేస్తున్నారు. ఇదే దత్తపుత్రుడు మంగళగిరి వెళ్లి భూములు కొన్నాడు బాలకృష్ణ మొన్ననే విశాఖలో రిషికొండలో భూమలు కొన్నాడు మీ ఇద్దరినీ అడుగుతున్నా, మీకు ఒరిజినల్ డీడ్స్ ఇచ్చారా? జిరాక్స్ ఇచ్చారా?. రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న 9 లక్షల మందికి ఒరిజినల్ డీడ్స్ ఇచ్చాం” అని సీఎం జగన్ వివరించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై విపక్షాలు చెసే ప్రచారం నమ్మవద్దన్నారు. సీఎం జగన్ చివరి రోజు మూడు ప్రచార సభల్లో పాల్గొన్నారు. మొత్తంగా నలభై నియోజకవర్గాల వరకూ సభలు నిర్వహించారు.

సీపీ, బీఆర్ఎస్, జనసేన ఇతర పార్టీలు హోరాహోరీగా ప్రచారం నిర్వహించాయి. మే 13న ఉదయం 7 గంటల నుంచి కొన్ని నియోజకవర్గాల్లో సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించనున్నారు. సమస్యాత్మక నియోజకవర్గాల్లో మాత్రం సాయంత్రం 5 గంటల వరకే పోలింగ్ కు అనుమతి ఇచ్చింది ఈసీ.ఏపీ వ్యాప్తంగా శనివారం (మే 11న) సాయంత్రం 6గంటలకు ప్రచారం ముగిసింది. అయితే సమస్యాత్మక ప్రాంతాలైన పాలకొండ, కురుపాం, సాలూరు నియోజకవర్గాల్లో సాయంత్రం 5గంటల వరకే ప్రచారానికి ఈసీ సమయం ఇచ్చింది. పాడేరు, అరకు, రంపచోడవరం లాంటి నియోజకవర్గాల్లో సాయంత్రం 4కే ప్రచారం ముగిసినట్లు ఈసీ పేర్కొంది. ఏపీ ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్ కుమార్ మీనా మీడియాతో మాట్లాడారు. ఫెసిలిటేషన్ సెంటర్లలో 4,44,216 పోస్టల్ బ్యాలెట్లు పోలయ్యాయని చెప్పారు. ఏపీలోని 25 పార్లమెంట్ నియోజకవర్గాలకు గాను 4,44,216 ఓట్లు, 175 అసెంబ్లీ స్థానాలకు 4,44218 పోస్టల్ బ్యాలెట్లు పోలైనట్లు వివరించారు. సాయంత్రం 6 తర్వాత సభలు, సమావేశాలు పెట్టకూడదని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. ప్రచార సమయం ముగియడంతో స్థానికేతరులు నియోజకవర్గాల్లో ఉండేందుకు వీలులేదని పేర్కొన్నారు. బయటి నుంచి వచ్చిన వారంతా నియోజకవర్గాల నుంచి వెళ్లిపోవాలని తెలిపింది.

## తెలంగాణలో అక్కడ ముందే ముగిసిన ప్రచారం

ఏపీ తరహాలోనే తెలంగాణలోనూ సమస్యాత్మక ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటలకు ప్రచారం ముగిసింది. 5 లోక్ సభ నియోజకవర్గాల్లోని 13 అసెంబ్లీ స్థానాల్లో ప్రచారం ముగిసింది. సిర్పూర్, ఆసిఫాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్లలో, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని అసెంబ్లీ స్థానాలల్లో ముందే ప్రచారం ముగిసింది. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని భూపాలపల్లి అసెంబ్లీ పరిధిలో, మహబూబాబాద్ ఎంపీ స్థానం పరిధిలో భద్రాచలం, ములుగు, పినపాక, ఇల్లందు, అసెంబ్లీ సెగ్మెంట్లలో, ఖమ్మం ఎంపీ స్థానంలో పరిధిలో కొత్తగూడెం, అశ్వరావుపేటలో ఈసీ ఆదేశాలతో మిగతా స్థానాల కంటే ముందే ప్రచారం ముగించారు. మిగతా నియోజకవర్గాల్లో సాయంత్రం 6 గంటలకు ప్రచారం ముగిసి మైకులు మూగబోయాయి.

## అమల్లోకి 144 సెక్షన్

ఎన్నికల ప్రచారం ముగియడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రాష్ట్రం అంతటా శనివారం సాయంత్రం 6 గంటల నుంచి 144 సెక్షన్ అమలు అవుతుంది. నలుగురి కంటే ఎక్కువ వ్యక్తులు ఒకేసారి కలిసి తిరుగొద్దు. మీడియాలో ఆరు గంటల నుంచి ఎలాంటి ప్రచారం చేయొద్దు. కొన్ని సంస్థలు మే 13న సెలవు ఇవ్వడం లేదని గుర్తించిన ఈసీ, చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది.

# జగన్, పెద్దిరెడ్డి మింగింది మొత్తం కక్కిస్తాం

విరుచుకుపడ్డారు 49 సీట్లు ఇచ్చిన రాయలసీమకు జగన్ ద్రోహం చేశాడని చంద్రబాబు ఆరోపించారు. చిత్తూరు జిల్లాలోని పదవులు అన్నీ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, బందువులకే కావాలని, వేరేవాళ్లకు పదవులు వస్తే పెద్దిరెడ్డి సహించలేడని చంద్రబాబు ఆరోపించారు. తిరుపతిలో ఐఐటీ, ఐసర్ లాంటి విద్యాస్థతు తెచ్చామని, హైవేల విసర్తణకు కోసం అప్పటి మా ప్రభుత్వం కష్టపడి పనిచేసిందని చంద్రబాబు అన్నారు. అయితే జగన్ వచ్చిన తరువాత కొత్త కంపెనీలు ఒక్కటీ రాలేదని, ఉన్న కంపెనీలో వెళ్లిపోయాయని చంద్రబాబు ఆరోపించారు. వైసీపీ నాయకుల అరాచకాలు చూసి తట్టుకోలేని పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్ వైపు కన్నెత్తి చూడటానికి భయపడిపోతున్నారని చంద్రబాబు ఆరోపించారు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత పెద్దిరెడ్డి తిన్నదంతా కక్కిస్తానని, ఆరోజు త్వరలోనే వస్తుందని చంద్రబాబు హెచ్చరించారు. పేద ప్రజలకు రూ 10 ఇస్తున్న జగన్ అదే చేతితో వారి దగ్గర రూ 100 లాగేస్తున్నారని, పేదలు, బడుగు బలహీర వర్గాలను వైసీపీ ప్రభుత్వం నిలువు దోపిడీ చేస్తోందని, చెత్త మీద పన్ను వసూలు చేస్తున్నారని, కరెంటు చార్జీలు పెంచేశారని చంద్రబాబు నాయుడు ఆరోపించారు. నేను పుట్టింది ఇదే చిత్తూరు జిల్లాలో అని, తనకు రాజకీయ జన్మనిచ్చి 45 ఏళ్ల పాటు రాజకీయాల్లో ఉండటానికి కారణం అయిన చిత్తూరులోనే చివరి బహిరంగ సభ నిర్వహించాలని తాను ముందుగానే నిర్ణయించారని చంద్రబాబు అన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ఆగడాలు అడ్డుకోవాలంటే చిత్తూరులో కూటమి అభ్యర్థులను గెలిపంచాలని చంద్రబాబు ప్రజలకు మనవి చేశారు. చిత్తూరులో జగన్ మోహన్ ను, ఎంపీగా ప్రసాదరావును గెలిపించాలని చంద్రబాబు మనవి చేశారు.

# రాజకీయంగా ఒత్తిడి తీసుకు రావడానికే అరెస్టులు

మాట్లాడుతూ అసలు ట్యాపింగ్‌తో ముఖ్యమంత్రికి ఏం సంబంధం ఉంటుంది? అని ప్రశ్నించారు. ఈ కేసుతో ఏమీ కాదు భ్రమల్లో ఉండవద్దన్నారు. తమకు ఇంటెలిజెన్స్ రిపోర్ట్ వస్తుందని వాళ్లు ఎలా తీసుకువస్తారో మాకేం తెలుసు అన్నారు. రేవంత్ రెడ్డే ఓటుకు నోటులో పట్టుబడ్డారన్నారు.

## నా మీద దుర్భాషలాడారు

తనను పార్టీ వాళ్లు, అభిమానులు టైగర్ అని పిలుస్తారని, అందుకే సీఎం రేవంత్ రెడ్డి పులిని చర్లపల్లి జైల్లో వేస్తానని, డబుల్ బెడ్రూం ఇల్లు కట్టిస్తానని వెకిలిగా మాట్లాడారని మండిపడ్డారు. నా మీద దురుసుగా మాట్లాడటం ఏమిటన్నారు. దుర్భాషలాడటం సరికాదన్నారు. బీజేపీ మళ్లీ గెలిస్తే పెట్రోల్, డీజిల్ ధర రూ.400 దాటుతుందని హెచ్చరించారు.

## రూ.15 లక్షలు నాకైతే రాలేదు

తాము అధికారంలోకి వస్తే ఒక్కో ఇంటికి రూ.15 లక్షలు ఇస్తామని మోదీ చెప్పారని నాకైతే రాలేదని కేసీఆర్ ఎద్దేవా చేశారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అని నినాదాలు ఇచ్చారని కానీ ఎవరి వికాసం జరిగింతో తెలియదన్నారు. బీజేపీ పాలనలో ఏ వర్గానికీ మేలు జరగలేదన్నారు. 2004-2014 మధ్య వృద్ధి రేటు 6.8 శాతం ఉంటే 2014-24 మధ్య 5.8 శాతానికి తగ్గిందన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అద్భుత విజయం సాధించబోతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రెండు జాతీయ పార్టీలకు మించి తమకు సీట్లు వస్తాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తనపై అక్కసుతో మాట్లాడకూడని భాషలో మాట్లాడారని మండిపడ్డారు. దాని ఫలితం ఇప్పుడు కాంగ్రెస్ అనుభవించబోతుందన్నారు. కాంగ్రెస్‌ను ప్రజాగ్రహం ముంచడం ఖాయమన్నారు. జిల్లాలను తగ్గిస్తే కాంగ్రెస్ పార్టీకి దెబ్బపడుతుందని హెచ్చరించారు.

# షర్మిలకు మద్దతు ప్రకటించిన విజయమ్మ

ప్రజాసేవలో అంకితమయ్యారు. ప్రజాసేవలోనే ఆయన చనిపోయారు. ఇవాళ ఆయన ముద్దుబిడ్డ షర్మిలమ్మ కడప ఎంపీ స్థానం నుంచి పోటీ చేస్తోంది. ఇవాళ ఆ బిడ్డను గెలిపించి పార్లమెంటుకు పంపించాలని ప్రార్థిస్తున్నాను. నాడు రాజశేఖర్ రెడ్డి గారిని ఆదరించినట్టే నేడు కడప ప్రజలు షర్మిలను కూడా ఆదరించాలి. వైఎస్ లా కడప ప్రజలకు సేవ చేసే అవకాశం షర్మిలకు కూడా కల్పించాలి” అని విజయమ్మ విజ్ఞప్తి చేశారు. కాగా, ఈ వీడియోను షర్మిల సోషల్ మీడియాలో పంచుకున్నారు. అమ్మ ప్రార్థన, నాన్న ఆశీస్సులు, కడప ప్రజలు నన్ను గెలిపిస్తారనే ధృడమైన విశ్వాసంతో ఉన్నాను అంటూ షర్మిల పేర్కొన్నారు.

# వైఎస్సార్ పాదయాత్ర నాకు ఆదర్శం,

చెల్లి షర్మిలను గెలిపించండి ప్రసంగించారు. వైఎస్సార్ బిడ్డ నా చెల్లెలు షర్మిల ఇవ్వాళ మీ ముందు నిలబడింది, ఆమె పార్లమెంట్ లో ఉండాలి. వైఎస్సార్ సైద్ధాంతిక విలువలు షర్మిల లో ఉన్నాయి. నా చెల్లెలి తరుపున ఏపి ప్రజల వాగ్దానం అడుగుతున్నాను వైఎస్ షర్మిలను పార్లమెంట్ కు పంపితే ఏపీ ప్రజల ఆలోచనలు ఢిల్లీలో వినపడాలన్నారు. వైఎస్సార్ దేశానికి మార్గదర్శకుడు, ఆయన పాదయాత్ర తనకు ఆదర్శమన్నారు రాహుల్ గాంధీ. వైఎస్సార్ తనకు దేశం మొత్తం పాదయాత్ర చేయాలని చెప్పారని, అన్ని విషయాల్లో మార్గదర్శకుడు అన్నారు. పాదయాత్ర చేస్తే ప్రజల్లోకి వెళ్తాం అని వైఎస్సార్ చెప్పారు. పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలు తెలుస్తాయి. భారత్ జోడో ద్వారా దేశంలో ఎన్నో వీదులు తిరిగాను. వైఎస్సార్ సామాజిక న్యాయం కోసం రాజకీయం చేశారని, ఇప్పుడు ఏపీలో అది లేదన్నారు. వైఎస్సార్ ఢిల్లీలో ఏపీ హక్కులపై పోరాటం చేసేవారు. నేడు ఏపీని బీజేపీ బీ టీమ్ నడిపిస్తుంది. బీజేపీ అంటే బాబు, జగన్, పవన్ అని ఈ ముగ్గురి రిమోట్ కంట్రోల్ నరేంద్ర మోదీ చేతిలో ఉందని ఎద్దేవా చేశారు. మోదీ చేతిలో సిబిఐ, ఈడీ ఉన్నాయన్న కారణంగా వీళ్ళు చెప్పు చేతల్లో ఉన్నారని రాహుల్ గాంధీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. వైఎస్సార్ సిద్ధాంతం, కాంగ్రెస్ సిద్ధాంతం బీజేపీ కి వ్యతిరేకం. వైఎస్ జగన్ మాత్రం బీజేపీ కి మద్దతుగా ఉన్నారు. బీజేపీని జగన్ ఒక్క మాట అనరు ఎందుకంటే అవినీతి బయట పడుతుందని భయం అన్నారు. ఇదే భయం చంద్రబాబుకి ఉందని అందుకే ఢిల్లీలో వీళ్లు పోరాటం చేయలేరని విమర్శించారు. ప్రత్యేక హోదా వచ్చిందా ? పోలవరం కట్టారా ? కడప స్టీల్ కట్టారా ? ఇచ్చిన వాగ్దానాలను ఒక్కటి అమలు చేయలేదు. పైగా బీజేపీ ముందు ఏపీ ఆత్మ గౌరవం తలదించుకొని ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 10 ఏళ్లు ప్రత్యేక హోదా ఇస్తాం, పోలవరం ప్రాజెక్టు కడతాం, కడప స్టీల్ ప్లాంట్ కడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. 2 లక్షల రుణమాఫీ చేస్తాం. కేజీ టూ పీజీ ఉచిత విద్య అమలు. నిరుపేదలకు పక్కా ఇండ్లు కట్టించి ఇస్తాం. 2.25లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక పేద మహిళను ఎంపిక చేసి, ఆమె బ్యాంక్ ఖాతాలో లక్ష రూపాయలు ఏడాదికి ఇస్తామన్నారు. రైతులకు కనీస మద్దతు ధర, ప్రతి ఏడాది 20 లక్షల ఉద్యోగాలు, ఉపాధి హామీ పథకాన్ని 400 కి పెంచుతాం అన్నారు. మోడీ రాజ్యాంగాన్ని నాశనం చేసి, తన సొంత రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నాడని రాహుల్ గాంధీ ఆరోపించారు.

# తవుడు బస్తాలు మధ్య ఏడున్నర కోట్లు

**కాకినాడ :** తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల అంకం చివరి దశకు చేరుకుంది. శనివారంతో ప్రచారం కూడా ముగియనుంది. దీంతో నాయకులు పోల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి సారించారు. పోలింగ్‌కు రెండు రోజులు మాత్రమే ఉండటంతో ప్రజలను మభ్య పెట్టేందుకు మద్యం, నగదును ఆయుధాలుగా వాడుతుంటారు. దీంతో నియోజకవర్గాలకు డబ్బును చేర్చే పనిలో పడ్డారు రాజకీయ నాయకులు. పోలీసుల కంట పడకుండా నగదును తరలించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తుంటారు నేతలు. వాటిని పట్టుకునేందుకు పోలీసులు కూడా చెక్ పాయింట్స్‌ను ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని చెక్ చేస్తుంటారు. తాజాగా పోలీసులు భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. అయితే ఇది ఏ చెక్ పాయింట్లోనో పట్టుపడింది కాదు.

దురదృష్టం వెంటాడితే దొరికిన నగదు. సినీ తరహాలో తరలిస్తున్న డబ్బు యాక్సిడెంట్ ద్వారా బయటపడింది. తూర్పు గోదావరి జిల్లాలో ఈ సంఘటన చోటు చేసుకుంది. జిల్లాలోని నల్లజర్ల మండలం అనంతపల్లి వద్ద టాటా ఏస్ వాహనాన్ని లారీ ఢీ కొట్టింది. దీంతో టాటా ఏస్ వాహనం బోల్తా పడింది. ఈ వాహనంలో తవుడు బస్తాల మధ్య అట్టపెట్టెల్లో దాదాపు ఏడు కోట్ల రూపాయలు తరలిస్తున్నారు. వాహనం బోల్తా కొట్టడంతో అట్ట పెట్టెల్లోని నగదును స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ మొత్తం దాదాపు ఏడు కోట్లు ఉంటుందని పోలీసులు తెలిపారు. అటు బోల్తా పడిన టాటా ఏస్ వాహన డ్రైవర్‌కు గాయాలయ్యాయి.
దీంతో అతన్ని పోలీసులు గోపాలపురం ఆస్పత్రికి తరలించి ట్రీట్‌మెంట్ అందిస్తున్నారు. విజయవాడ నుంచి విశాఖ వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. కాగా పట్టుబడ్డ నగదు ఎవరు తరలిస్తున్నారు.. ఎక్కడికి తరలిస్తున్నారు అనేది ఇంకా తెలియరాలేదు. డబ్బు ఎక్కడికి తరలిస్తున్నారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# షర్మిళను గెలిపించండి

**కడప :** మరికొన్ని గంటల్లో ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల ప్రచార గడువు ముగియనుంది. కీలక సమయంలో ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తల్లి తన మద్దతు ఎవరికో ప్రకటించారు. ఈ ఎన్నికల్లో షర్మిలకు ఆమె అండగా నిలిచారు. వైఎస్సార్ ను అభిమానించే వారికి, ప్రేమించే వారికి నమస్కారాలు తెలిపారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ఆదరించినట్లే, ఇప్పుడు షర్మిలను ఆదరించాలని కడప ప్రజలకు విన్నపం చేశారు. జూఖీ బిడ్డ షర్మిలమ్మ ఎంపీ గా పోటీ చేస్తుంది, షర్మిలను కడప ఎంపీగా గెలిపించి పార్లమెంట్ కి పంపాలని వీడియో సందేశం ద్వారా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు సీఎం జగన్ సిట్టింగ్ ఎంపీ అవినాష్ రెడ్డిని మరోసారి కడప ఎంపీ బరిలో నిలిపారు. అవినాష్ రెడ్డితో తలపడుతున్న తన కూతురు షర్మిలకు ఓట్లు వేసి గెలిపించాలని కడప ఓటర్లను విజయమ్మ కోరడంతో ఏపీ రాజకీయాలు మరింత వేడెక్కాయి.వైఎస్ షర్మిల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎంట్రీ ఇచ్చాక.. రాష్ట్ర రాజకీయాలు మారిపోయాయి. సోదరుడు, ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని షర్మిల వ్యతిరేకించారు. ముఖ్యంగా బాబాయ్ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు అంశంపై విభేదాలున్నాయి. న్యాయం గెలిచేందుకు తాను కడప ఎంపీ స్థానం నుంచి పోటీ చేస్తున్నట్లు షర్మిల గతంలోనే ప్రకటించారు. అదే స్థానానికి వైసీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని జగన్ బరిలో నిలిపారు. అయితే చిన్నాన్న వివేకా హత్య కేసులో నిందితుడు, సూత్రధారి అవినాష్ కు టికెట్ ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటని షర్మిల పదే పదే ప్రశ్నల వర్షం కురిపించారు.

# మే 12న శ్రీవారి ఆలయంలో భాష్యకారుల సాత్తుమొర

**తిరుమల :** తిరుమల శ్రీవారి ఆలయంలో మే 12వ తేదీన ఆదివారం భాష్యకార్ల సాత్తుమొర జరుగనుంది. ఈ ఉత్సవం సందర్భంగా మే 3 నుండి 21వ తేదీ వరకు 19 రోజులపాటు ఉభయం సమర్పణ జరుగుతోంది. శ్రీరామానుజులవారు జన్మించిన వైశాఖ మాస అరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని భాష్యకార్ల సాత్తుమొర నిర్వహిస్తారు.

శ్రీ భాష్యకార్ల సాత్తుమొర సందర్భంగా సాయంత్రం సహస్రదీపాలంకార సేవ అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారిని ఒక తిరుచ్చిపై, శ్రీభాష్యకార్లవారిని మరో తిరుచ్చిపై ఆలయ మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. ఆ తరువాత ఆలయంలో విమాన ప్రాకారం చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. రాత్రి 7.30 నుంచి 9.30 గంటల వరకు భాష్యకార్లవారి సన్నిధిలో సాత్తుమొర నిర్వహిస్తారు. ప్రత్యేక ఆభరణాలతో సల్లింపు చేపడతారు. జీయర్‌స్వాములు, ఏకాంగులు తదితరులు పాల్గొంటారు.

# గ్రావెల్ కార్మికులకు తోడుగా ఉంటా

### - కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి

**తాడేపల్లిగూడెం:** దశాబ్దాలుగా గ్రావెల్ తవ్వకాల్లో జీవన ఉపాధి పొందుతున్న ఆరుగలను నవాబ్ పాలెం కొత్తూరు గ్రామస్తుల కు తాను తోడుగా ఉంటానని ఎలాంటి అరాచక శక్తులను దోచుకునేందుకు అవకాశం ఇవ్వనని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం నవాబు పాలెం కొత్తూరు ఆరుగొలను గ్రామాల్లో టిడిపి మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ వలవల బాబ్జి, బిజెపి నియోజవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ లతోపాటు ఆయన శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో అభిమాన నాయకులకు హారతులు ఇచ్చి, పూల వర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బొలిశెట్టి మాట్లాడుతూ ఏళ్ల తరబడి గ్రామాల్లో ఒక లారీ రెండు లారీలు ఫైనాన్సులో తెచ్చుకుని గ్రావెల్ తవ్వుకుంటూ జీవనోపాధి సాగిస్తున్న వారందరినీ వైసిపి అభ్యర్థి కొట్టు లంచాల పేరుతో విసిగించడంతోపాటు మాట వినని వారిపై అధికారులతో కేసులు పెట్టించారని అలాంటి అరాచక పాలనను తరిమి కొడదామని పిలుపునిచ్చారు. తాను గత ఎన్నికల్లో జనసేన తరపున పోటీ చేసిన సందర్భంలో కూడా ఈ గ్రామాలు తనకు అండగా ఉన్నాయని వారందరికీ తాను రుణపడి ఉంటాను అన్నారు. కూటమి అధికారంలోకి రాగానే ఆ గ్రామాలకు రోడ్లు డ్రైనేజీ లతోపాటు మౌలిక వసతులు కల్పించడం తన బాధ్యతగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

# అంతా ఓటేయడానికి వెళ్లారా

## ఎవరు గెలిస్తే నాకేంటి అంటున్న నాగ్ అశ్విన్




ప్రభాస్ హీరోగా దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న భారీ బ్జడెట్ చిత్రం 'కల్కి 2898 ఏడీ'. ఈ సినిమా నిర్మాత స్వప్నదత్ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ సరదా పోస్ట్‌లు పెడుతుంటారు. తాజాగా 'కరెంట్ ఎఫైర్స్ ఆఫ్ వైజయంతి' అంటూ నాగ్ అశ్విన్‌కు తనకు మధ్య జరిగిన సరదా సంభాషణను ఇన్‌స్టాలో రాసుకొచ్చారు. 'కల్కి' సీజీ వర్క్ చేస్తున్న వారంతా ఓటువేయడానికి హైదరాబాద్ నుంచి వాళ్ల ఊర్లకు వెళ్లారు ఇప్పుడెలా' అని నాగ్ అశ్విన్ అనగా.. 'ఎవరు గెలుస్తారేంటి' అని స్వప్న అడిగారు. దానికి ఆయన సరదాగా బదులిస్తూ..'ఎవరు గెలిస్తే నాకెందుకండీ.. నా సీజీ షాట్స్ ఎప్పుడు వస్తాయో అని నేను ఎదురుచూస్తున్నా' అన్నారు. దీంతో 'కల్కి' గ్రాఫిక్స్ వర్క్ ఇంకా పెండింగ్‌లో ఉన్నట్లు అర్థమవుతోంది. మరోవైపు ఈ చిత్రాన్ని జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈలోగా వర్క్ అంతా పూర్తి చేయాలని మూవీ యూనిట్ ప్రయత్నిస్తుంది. భారీ బడ్జెట్‌తో సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో ఇది తెరకెక్కుతోంది. ఇందులో పలు భాషలకు చెందిన అగ్ర నటీనటులు భాగం కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రభాస్‌కు జోడిగా దీపికా పదుకొణె నటిస్తుండగా.. దిశా పటానీ, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. దీని కాన్సెప్ట్ గురించి దర్శకుడు ఒక సందర్భంలో మాట్లాడుతూ..'మహాభారతంతో మొదలై..




క్రీ న్తు శ క ం 2898లో పూర్తయ్యే కథ ఇది. మొత్తం ఆరు వేల ఏళ్ల వ్యవధిలో ఈ కథ విస్తరించి ఉంటుంది. గతం, భవిష్యత్తుతో ముడిపడిన కథ కాబట్టి అందుకు తగ్గట్టుగా ఆయా ప్రపంచాల్ని సృష్టించడానికి ప్రయత్నించాం' అన్నారు.

# పూజ సరికొత్త ప్రయాణానికి సిద్ధం



దక్షిణాదితోపాటు.. ఇటు బాలీవుడ్‌లోనూ ఇప్పటికే తానెంటో నిరూపించుకుంది కథానాయిక పూజా హెగ్డే. గతేడాది 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్' చిత్రంతోనే సరిపెట్టుకున్న ఈ భామ.. ఇప్పుడు ఆ లోటును తీర్చడానికి వరుస సినిమాలతో తెరపై సందడి చేయడానికి ముస్తాబవుతోంది. ఆమె, అహాన్ శెట్టి జంటగా నటిస్తున్న చిత్రం 'సంకీ'. అద్నాన్ షేక్, యాసిర్ ఝూ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమా చిత్రీకరణను వచ్చే నెలలో ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. 'ఈ సినిమాతో పూజా హెగ్డే సరికొత్త ప్రయాణం ఆరంభం కానుంది. జూన్‌లో ఈ సినిమా షూటింగ్‌ను మొదలుపెట్టనున్నారు. ఇందులో భాగంగా ఈ సినిమాకు కీలకమైన యాక్షన్ సన్నివేశాలని చిత్రీకరించనున్నారు. దీని కోసం ముంబయిలో భారీ బ్జడెట్‌తో సెట్‌ను సిద్ధం చేసింది చిత్రబృందం. ఇందులో అహాన్, పూజ మధ్య కెమిస్ట్రీ సినిమాకే ప్రధాన ఆకర్షణగా ఉండబోతుంద'ని సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రేమకథా నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 14న విడుదల కానుంది.




# బాహుబలి..యానిమేటెడ్ సీరిస్

## ప్రత్యేక వీఇయో సందేశం ఇచ్చిన రాజమౌళి




భారత సినిమా స్థాయిని పెంచిన 'బాహుబలి' తాజాగా యానిమేటెడ్ సిరీస్‌గా ఓటీటీ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. మే 17 నుంచి డిస్నీహాట్‌స్టార్ వేదికగా ఇది ప్రసారం కానుంది. ఈ సందర్భంగా రాజమౌళిఇన్‌స్టా వేదికగా ఓ ప్రత్యేక వీడియో విడుదల చేసి అభిమానులకు సందేశమిచ్చారు.'బాహుబలి సిరీస్‌ను ఇంకా కొనసాగించండి అని ఎన్నోమంది అభిమానులు అడిగారు. వారందరి కోసం 'బాహుబలి: క్రౌన్ ఆఫ్ బ్లడ్'ని రూపొందించడం చాలా సంతోషంగా ఉంది. ది లెజెండ్ ఆఫ్ హనుమాన్‌కు పనిచేసిన గ్రాఫిక్ ఇండియాతో కలిసి దీన్ని రూపొందించాం. 9 ఎపిసోడ్‌లతో ఈ సిరీస్ మీ ముందుకు వస్తోంది. అందరూ చూసి ఎంజాయ్ చేయండి.

మీ అందరికీ ఇది నచ్చుతుందని ఆశిస్తున్నా' అని చెప్పారు. ఈ సిరీస్ తెలుగుతో పాటు మరో ఆరు భాషల్లో అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ఇక ఇటీవల మీడియా సమావేశంలో రాజమౌళి ఈ సిరీస్ గురించి మాట్లాడుతూ.. 'బాహుబలిని థియేటర్‌లో దాదాపు 10 కోట్ల మంది మాత్రమే చూశారు. మిగతా వాళ్లు టెలివిజన్, ఓటీటీలో చూసి ఉంటారు. ప్రతిఒక్కరూ సినిమాను ఏదో ఒక మాధ్యమం ద్వారా చూస్తారు. అందరూ రెగ్యులర్ సినిమాలు మాత్రమే చూడరు. కేవలం యానిమేషన్ మూవీలను మాత్రమే ఆస్వాదించే వాళ్లూ ఉంటారు. ఆ ఆలోచనతోనే బాహుబలి యానిమేటెడ్ సిరీస్‌ను తీసుకొస్తున్నాం' అని అన్నారు.ప్రస్తుతం రాజమౌళి.. మహేశ్ బాబు ప్రాజెక్ట్ ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నారు. దీనికి 'మహారాజ్' అనే టైటిల్‌ను అనుకుంటున్నట్లు టాక్. వెండితెరపై సరికొత్త లుక్‌లో మహేశ్ కనిపించనున్నారు. ఆ పాత్ర కోసం ఆయన సన్నద్ధమవుతున్నారు. మహేశ్‌కు సంబంధించి మొత్తం ఎనిమిది లుక్స్‌ను జక్కన్న టీమ్ రెడీ చేసినట్లు టాక్.

# గబ్బర్ సింగ్ కథపై ఆసక్తి చూపని పవన్



ఆనాటి స్మృతులు నెమరేసుకున్న నటుడు

టాలీవుడ్‌లో ఓ ట్రెండ్ సెట్ చేసిన చిత్రం 'గబ్బర్ సింగ్' . మండుటెండలో బాక్సాఫీసు వద్ద కురిపించింది వసూళ్ల వర్షం. 'నాక్కొంచెం తిక్కుంది.. కానీ దానికో లెక్కుంది' అంటూ పవన్ కల్యాణ్ మాటల తూటాలు పేలుస్తుంటే ఉప్పొంగిపోయింది అభిమానగణం. ఈ హంగామాకు 12 ఏళ్లు. 2012 మే 11న విడుదలైంది సినిమా. మరి, ఈ సూపర్‌హిట్ మూవీలో నటించేందుకు పవన్ ముందుగా ఆసక్తి చూపించలేదనే సంగతి మీకు తెలుసా..? పవన్ అప్పట్లో తెర వెనుక విశేషాలు పంచుకున్నారు. 'గబ్బర్ సింగ్' చిత్రాన్ని తప్పని పరిస్థితుల్లో చేయాల్సి వచ్చిందని పవన్ తెలిపారు. 'దబాంగ్' రీమేక్ నేను చేస్తే బాగుంటుందంటూ ఆ చిత్రం విడుదలైన 2- 3 నెలల తర్వాత నాకు చూపించారు. అది చూశాక ఇలాంటి సినిమాలో నేనెలా నటించాలో నాకు అర్థం కాలేదు. ఈ చిత్ర కథనమంతా సల్మాన్‌ఖాన్ వ్యక్తిత్వానికి తగ్గట్టుగా ఉంటుంది. చాలా సినిమాల్లో చూపించినట్టు ఇందులోనూ తల్లి, కొడుకు కథే కదా.. కొత్తదనం ఏముంది..? అని అనిపించి, నేను చేయలేనన్నా. కానీ, కొన్ని రోజుల తర్వాత తక్కువ బడ్జెట్‌లో త్వరగా పూర్తయ్యే ఓ చిత్రం చేయాలని నిర్ణయించుకున్నా. అదే సమయంలో 'దబాంగ్' గుర్తొచ్చి మరోసారి చూశా. ఆ రీమేక్‌లో నటించేందుకు సిద్ధమయ్యా. ఈ చిత్రంలోని పోలీసు (కథానాయకుడు) పాత్ర ఎలా ఉండాలో నేనే డిసైడ్ చేశా. ఇందులో హీరో తన వృత్తి పట్ల నిబద్ధతతో ఉంటాడు. కానీ, డ్రెస్సింగ్ స్టైల్, వ్యవహార శైలి చాలా విభిన్నంగా ఉంటాయి. 'గుడుంబా శంకర్'లోని ఓ సన్నివేశంలో నేను చేసిన పోలీసు పాత్రను ఇందుకు స్ఫూర్తిగా తీసుకున్నా' అని పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సినిమాలోని నా పాత్ర పేరు వెంకటరత్నం నాయుడు అయినా అందరూ 'గబ్బర్ సింగ్' అంటుంటారు. ఈ పేరు పెట్టడానికి కారణం.. ఒకప్పుడు ఓల్డ్ సిటీలో ఉన్న ఓ పోలీసు అధికారి. అప్పట్లో అందరూ ఆయన్ను గబ్బర్ సింగ్ అని పిలిచేవారు. ఆయన్ను నేను చూశా. కానీ, పరిచయం లేదు. ఆ పేరు నాకు చాలా నచ్చింది. అలా ఈ చిత్రంలోని పోలీసు పాత్ర చూశాక దానికి 'గబ్బర్ సింగ్' పేరైతేనే సరిపోతుందని ఫిక్స్ అయ్యా అని వివరించారు. ఈ చిత్రంలోని ఓ సీన్‌లో పవన్ స్థానంలో దర్శకుడు హరీశ్ శంకర్ కనిపించారనే విషయం చాలామందికి తెలియకపోవచ్చు. ప్రత్యేక గీతం 'కెవ్వుకేక' పూర్తవగానే చెక్ పోస్ట్ చిత్రీకరించిన సీన్ ఒకటుంది. రెప్పపాటు కాలం కనిపించే ఆ షాట్‌లోనే హరీశ్ కనిపిస్తారు. తీక్షణంగా పరిశీలిస్తేనేగానీ అక్కడుంది పవనా, హరీశా? అని గుర్తించలేం. అంతగా మాయచేశారు. సినిమా విజయంలో సంగీతం ప్రధాన పాత్ర పోషిస్తుందనడానికి 'గబ్బర్ సింగ్' చక్కని ఉదాహరణ. దేవిశ్రీ ప్రసాద్ అందించిన మ్యూజిక్ ఇప్పటికీ మ్యాజిక్ చేస్తూనే ఉంటుంది. అప్పటికి వరుస పరాజయాల్లో ఉన్న శ్రుతి హాసన్‌ను హీరోయిన్‌గా ఓకే చేసి, పవన్ ఆమె కెరీర్‌ని టర్న్ చేశారు.

# నెట్‌ఫ్లిక్స్‌తో రామ్ వెబ్ సీరిస్




కథానాయకుడు రామ్ త్వరలో 'డబుల్ ఇస్మార్ట్'తో ప్రేక్షకుల్ని పలకరించనున్నారు. ఈ సినిమా ప్రస్తుతం ముగింపు దశ చిత్రీకరణలో ఉంది. కానీ, దీని తర్వాత ఆయన చేయనున్న చిత్రమేదన్నది ఇంకా స్పష్టత ఇవ్వలేదు. అయితే ఇప్పుడాయన తదుపరి ప్రాజెక్ట్ గురించి ఓ ఆసక్తికర విషయం బయటకొచ్చింది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్.. రామ్‌తో ఓ వెబ్‌సిరీస్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం దీనికి సంబంధించిన చర్చలు చివరి దశలో ఉన్నాయని తెలిసింది. ఈ పనులన్నీ ఓ కొలిక్కి వచ్చాక దీన్ని అధికారికంగా ప్రకటించనున్నారు. ఇది వచ్చే ఏడాది సెట్స్‌పైకి వెళ్లనున్నట్లు ప్రచారం వినిపిస్తోంది. ఈలోపు రామ్ తన తదుపరి కొత్త సినిమాని పట్టాలెక్కించనున్నారు. ఈ కొత్త కబురుని ఈనెల 15న తన పుట్టినరోజు సందర్భంగా వినిపించనున్నట్లు తెలిసింది.

# ఓటరు చైతన్యం పోటెత్తనుందా.?

## - గత ఎన్నికలతో పోలిస్తే పోలింగ్ శాతం పెరిగేనా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రంతో ముగిసింది. సార్వత్రిక ఎన్నికల నాలుగో దశలో భాగంగా ఏపీలో 25 పార్లమెంట్, 175 అసెంబ్లీ స్థానాలు తెలంగాణలో 17 లోక్ సభ నియోజకవర్గాలకు సంబంధించి ఈ నెల 13న (సోమవారం) పోలింగ్ ప్రక్రియ జరగనుంది. ఓటింగ్ కు సంబంధించి ఇప్పటికే ఎన్నికల సంఘం ఏర్పాట్లు పూర్తి చేసింది. అయితే, గత 3 విడతల పోలింగ్ లో అనుకున్నంత స్థాయిలో ఓటింగ్ శాతం నమోదు కాకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఎన్నికల సంఘం ఎన్ని చర్యలు చేపట్టినా నగరాల్లో పోలింగ్ శాతం అధికంగా నమోదు కావడం లేదు. గత గణాంకాలు చూస్తే 1952 నుంచి ఇప్పటివరకూ జరిగిన ఎన్నికల్లో 55 - 68 శాతం ఓటింగ్ నమోదవుతూ వస్తోంది. దేశవ్యాప్తంగా గత రెండు ఎన్నికల్లో వరుసగా 2019లో 67.4 శాతం నమోదైతే.. 2014లో 66.4 శాతం నమోదైనట్లు ఈసీ అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అయితే, మారుమూల ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెరుగుతోంది. ఈసీ చర్యలు, ప్రజా చైతన్యంతో ఓటు వేసేందుకు ప్రజలు తరలివస్తున్నారు.



### ఏపీలో ఓటెత్తుతారా.?

ఏపీలో ఈసారి పోలింగ్ శాతం పెరిగే ఛాన్స్ ఉందని ఎన్నికల పరిశీలకులు భావిస్తున్నారు. 175 అసెంబ్లీ, 25 లోక్ సభ నియోజకవర్గాలకు ఒకేసారి ఎన్నికలు జరుగుతుండగా ఎన్నికల సంఘం ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా విస్తృత ఏర్పాట్లు చేసింది. మరోవైపు, ఈసారి ప్రధాన పార్టీలన్నీ హోరాహోరీగా బరిలో నిలిచాయి. గ్రామాలు, పట్టణాల్లోని యువత, మహిళలు ఎక్కువగా ఓటింగ్ వైపు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సంఘం సైతం ఓటింగ్ పర్సంటేజ్ పెరిగేలా విస్తృత అవగాహన కల్పిస్తోంది. అటు, అభ్యర్థులు సైతం ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని సూచిస్తున్నారు. దీనికి తోడు తెలుగు రాష్ట్రాల్లో గత రెండు రోజులుగా ఎండ, వడగాలుల తీవ్రత తగ్గి వాతావరణం చల్లబడింది. ఈ నేపథ్యంలో గతంతో పోలిస్తే ఈసారి ఓటింగ్ శాతం పెరిగే అవకాశం ఉంటుందని అంతా భావిస్తున్నారు.

### గత గణాంకాలు చూస్తే..

గత ఎన్నికల్లో చూస్తే ప్రతిసారీ ఓటింగ్ శాతం పెరుగుతూనే వస్తోంది. గడిచిన 20 ఏళ్లుగా ఉమ్మడి ఏపీ, విభజన తర్వాత కూడా అదే పంథా కొనసాగింది. 2019 ఎన్నికల్లో 79.64 శాతం పోలింగ్ జరిగితే ఈసారి 80 శాతం దాటి ఓటింగ్ జరగనుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 2004 ఉమ్మడి ఏపీలో 69.96 పోలింగ్ శాతం నమోదైతే 2009లో 72.72 పోలింగ్ శాతం నమోదైంది. విభజన తర్వాత 2014లో 78.41 శాతం 2019లో 79.64 శాతం ఓటింగ్ నమోదైంది. ఈసారి కూడా ఆ స్థాయి దాటి ఓటింగ్ శాతం నమోదవుతుందని అంచనా వేస్తున్నారు.

### తెలంగాణలో..

అటు, తెలంగాణలో ఎన్నికలొప్పుడొచ్చినా నగరవాసులు ఓటింగ్ లో పాల్గొనేందుకు ఆసక్తి చూపడం లేదు. గత లోక్ సభ ఎన్నికలు పరిశీలిస్తే హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరిల్లో 55 శాతానికి మించి ఓటింగ్ నమోదు కావడం లేదు. రాజధాని పరిధిలో 1991లోనే అత్యధికంగా 77 శాతం ఓటింగ్ నమోదైంది. హైదరాబాద్ లో 1984లో 76.8 శాతం, 1989లో 71.3 శాతం, 1998లో 73.2 శాతం ఓటింగ్ నమోదైంది. ఇక, సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలో 2004లోనే అత్యధికంగా 59.9 పోలింగ్ శాతం నమోదైంది. ఈసారి లోక్ సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేలా ఎన్నికల అధికారులు అవగాహన కల్పించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 71.34 శాతం నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. అత్యదికంగా యాదాద్రి జిల్లాలో 90.36 శాతం పోలింగ్ నమోదు కాగా అత్యల్పంగా హైదరాబాద్ జిల్లాలో కేవలం 47.88 శాతం మాత్రమే ఓటింగ్ నమోదైంది. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరుగుతుందా.? లేదా.? అనేది ఆసక్తిగా మారింది.

## ఐఎన్ టియుసి (ఎఫ్) రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా

# బత్తిని సుమన్





**కూకట్ (ప్రశ్న న్యూస్)** ఇండియన్ నేషనల్ ట్రేడ్స్ యూనియన్ కాంగ్రెస్ (ఫెడరేషన్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బత్తిని సుమన్ న్ని రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మేరకు శనివారం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు డా. బుద్దారం మురహరి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎంతో గురుతర భాద్యతను అప్పగించిన జాతీయ అధ్యక్షులు స్వామినాథ్ జైస్వాల్, ప్రధాన కార్యదర్శి హౌసిల ప్రసాద్ శర్మ, ఉపాధ్యక్షులు ఎ.కె. చౌదరి (తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్) , రాష్ట్ర అధ్యక్షులు బుద్దారం మురహరి, రాష్ట్ర కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాల, శాఖలలో పనిచేస్తున్న కార్మికులకు అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. కార్మికుల సమస్యలపైన తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి కార్మికులకు అందవలసిన సంక్షేమ ఫలాలను వారికీ అందేవిధంగా కృషి చేస్తానన్నారు. ఎంతో మంది వలస కూలీలు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి వెట్టి చాకిరీ చేస్తున్నప్పటి వారికీ సరైన కూడు, గూడు దొరకకా అనేక అవస్థలను ఎదుర్కొంటున్నారు. వారందరికీ ఐఎన్ టియుసి తరుపున సరైన న్యాయం జరిగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వత్తిడి తీసుకువస్తామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కార్మికులకు ఎలాంటి సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి తన శాయశక్తులా తోడ్పాటు అందిస్తానన్నారు.

# తెలంగాణకు నరేంద్ర మోదీ ఏమిచ్చారు.?

- తాండూరు సభలో ప్రియాంకగాంధీ నిలదీత
- తెలంగాణతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్న ప్రియాంక గాంధీ
- వేదిక మీది నుంచి దేశానికి ఇది చేశానని ప్రధాని మోదీ చెప్పలేరని విమర్శ
- కానీ అవసరమైతే కన్నీళ్లు పెట్టుకుంటారని ఎద్దేవా
- అధికారంలోకి వస్తే వ్యవసాయ ఆధార పంటలపై జీఎస్టీని తొలగిస్తామని హామీ



**వికారాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణకు ప్రధాని నరేంద్ర మోదీ ఏమిచ్చారో చెప్పాలని ఏఐసీసీ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ నిలదీశారు. శనివారం ఆమె వికారాబాద్ జిల్లా తాండూరులో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాస్తవాలు తెలియకుండా మోదీ మీడియాను మేనేజ్ చేస్తున్నారని ఆరోపించారు. దేశ ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారన్నారు. ఈ నేలతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని ఇందిరాగాంధీని ఆదరించిన నేల సోనియాగాంధీని సోనియమ్మ అని పిలిచి తల్లి స్థానం ఇచ్చిన నేల తెలంగాణ అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని వ్యాఖ్యానించారు. ఈ దేశంలో అత్యున్నత పదవి ప్రధానమంత్రి పదవేనని కానీ వేదిక మీద నిలబడి తాను ఈ పని చేశానని మోదీ చెప్పింది లేదన్నారు. పైగా తాను సాధిస్తున్నానని చెబుతారు తప్ప దేశం కోసం ఏం చేశారో చెప్పరని విమర్శించారు. అవసరమైతే కన్నీళ్లు పెట్టుకుంటారు కానీ దేశం కోసం ఏం చేయలేదని అందరూ గమనించాలని కోరారు. కాంగ్రెస్ తీసుకువచ్చిన పథకాలకు తన ఫొటో పెట్టుకొని తన ఫథకంగా చెప్పుకున్నారని ఆరోపించారు. పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా అడిగినా ఇవ్వలేదని విమర్శించారు. ఐఐఎం, నవోదయ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వలేదని విమర్శించారు. కానీ ధర్మం పేరుతో విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు.

### అధికారంలోకి వస్తే ఇవి చేస్తాం...

తాము అధికారంలోకి వస్తే వ్యవసాయ ఆధార పంటలపై జీఎస్టీని తొలగిస్తామని హామీ ఇచ్చారు. రుణాలు మాఫీ చేయడం కోసం అద్భుత ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఉపాధి హామీ కింద రూ.400 ఇవ్వాలని చట్టం తీసుకు వస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఇంట్లో మహిళకు ఏడాదికి రూ.1 లక్ష ఇస్తామన్నారు. కేంద్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను పూర్తిగా భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రైతులు నష్టపోతున్నా కేంద్రం వారికి ఎలాంటి సహకారాన్ని అందించడం లేదన్నారు. నోట్ల రద్దు, జీఎస్టీ వల్ల సామాన్యుడి నడ్డి విరిగిందని చిన్న వ్యాపారుల సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయన్నారు. దేశంలో 70 కోట్లమంది నిరుద్యోగులు కనిపిస్తున్నారని మండిపడ్డారు. పేదలకు, రైతులకు ఏమీ చేయని బీజేపీ ధనవంతులకు మాత్రం రూ.16 లక్షల కోట్లను మాఫీ చేసిందని ఆరోపించారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ ధనవంతుల విషయంలో మాత్రమే జరిగిందని ఎద్దేవా చేశారు. బీజేపీ అతి కొద్దిమంది కోసం మాత్రమే పని చేస్తోందని విమర్శించారు. మహిళలు, నిరుద్యోగులు, పేదల కోసం బీజేపీ పని చేయదని ఆరోపించారు. సామాన్య ప్రజలపై భారీగా పన్నులు విధిస్తున్న మోదీ ప్రభుత్వం ధనవంతులకు మాత్రం వెసులుబాటు ఇస్తోందన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆ ప్రయత్నాలను అడ్డుకోవాల్సిన అవశ్యకత ఉందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రూ.500కే సిలిండర్ ఇస్తున్నామన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం బీజేపీ ప్రభుత్వం ఏమీ చేయడం లేదన్నారు. మన హైందవ ధర్మంలో రుషులు, మునులు మనకు నేర్పించింది సత్యబద్ధంగా నడవడం అన్నారు.

## 'మోదీ గ్యారెంటీ' అనే బీజేపీ నినాదం నవ్వు తెప్పిస్తోంది

### - కేటీఆర్ ఆసక్తికర ట్వీట్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామరావు ఎక్స్ (ట్విటర్) వేదికగా మరోసారి బీజేపీకి చురకలంటించారు. 2014లో మోదీ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ ఒక ఆసక్తికర ట్వీట్ చేశారు. 'మోదీ గ్యారెంటీ' అనే బీజేపీ నినాదం నవ్వు తెప్పిస్తోందని కేటీఆర్ అన్నారు. 2014లో ఆయన ఇచ్చిన హామీలను నెరవేర్చారా అని ప్రశ్నించారు. "2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేశారా? యువతకు యేటా 2 కోట్ల ఉద్యోగాలు ఇచ్చారా? 2022 నాటికి దేశ ఆర్థిక వ్యవస్థను రెట్టింపు చేసి 5 ట్రిలియన్ డాలర్లకు చేర్చారా? బుల్లెట్ రైళ్లు తీసుకొచ్చారా? ప్రతి ఇంటికి తాగునీరు, కరెంట్, టాయిలెట్ ఇచ్చారా? నల్ల ధనాన్ని వెనక్కి తెచ్చి ప్రతి ఇంటికీ రూ. 15 లక్షలు ఇచ్చారా? మోదీ జీ మీ గ్యారెంటీ ఏమయ్యిందో దేశం తెలుసుకోవాలనుకుంటోంది" అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## దేశాన్ని కాపాడాలంటే మోడీని గెలిపించాలి

### - కరీంనగర్ ప్రచారంలో బండి సంజయ్ పిలుపు



**కరీంనగర్ (ప్రశ్న న్యూస్):** ప్రజలు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పోరాడామని ఎంపీ బండి సంజయ్ అన్నారు. ప్రజల సమస్యలపై తానెప్పుడూ పోరాటానికి ముందున్నాని, ఇకముందు కూడా ఉంటానని అన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు వస్తే అండగా నిలబడ్డామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. కరీంనగర్ అభివృద్ధి చెందాలంటే భాజపాను గెలిపించాలని కోరారు. నరేంద్ర మోదీ మరోసారి ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు. దేశం ప్రమాదకర పరిస్థితుల్లో చిక్కుకోకుండా ప్రజలు చూడాలన్నారు. ప్రజల ఓటు రామబాణంగా మారి దిల్లీకి వెళ్లాలన్నారు. సర్జికల్ స్ట్రైక్స్‌ను ఎలా నమ్మాలని రేవంత్ ప్రశ్నిస్తున్నారని.. ఆయన్ను సరిహద్దు వద్దకు తీసుకెళ్తే జవాన్లే చెబుతారని వ్యాఖ్యానించారు. సైనికుల త్యాగాలను అభాసుపాలు చేస్తున్నారని బండి సంజయ్ విమర్శించారు. 20 శాతం ఓట్ల కోసం 80 శాతం హిందువులను అవమానిస్తున్న కేసీఆర్‌ను ఓడించి హిందువులు సత్తా చాటాలని కోరారు. కొడుకేమో జై శ్రీరామ్ అనొద్దని అంటాడు. తండ్రేమో ముస్లింలు అంతా ఒక్కటి కావాలని అంటున్నాడు. కరీంనగర్ అభివృద్ధిపై నేను మాట్లాడుతుంటే.. కేసీఆర్ మత విద్వేషాలు రెచ్చగొడుతున్నాడు. అసెంబ్లీ ఎన్నికల్లో నన్ను ఓడించేందుకు ముస్లిం మత పెద్దలతో కేసీఆర్ కుమ్మక్కయ్యాడని మండిపడ్డారు. హిందువుల గురించి హేళన చేస్తున్న కేసీఆర్‌కు బుద్ధి చెప్పాలి. హిందూ సమాజం సంఘటితం కావాలని అన్నారు. తెలంగాణకు కేంద్రం ఒక్క పైసా ఇవ్వలేదంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను సంజయ్ ఖండించారు. తెలంగాణకు రూ.10 లక్షల కోట్లదాకా నిధులిచ్చిన ఘనత మోదీ ప్రభుత్వానిదని అన్నారు. కేసీఆర్ అరాచకాలను, ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రశ్నిస్తుంటే.. ఆ రెండు పార్టీలు కలిసి తనను ఓడించేందుకు డబ్బులు పంచుతున్నాయని ఆరోపించారు. సిరిసిల్లలో కార్మికుల దీనస్థితికి పదేళ్ల కేసీఆర్ పాలనే కారణమని అన్నారు. హిందువులు తుమ్మితే బీఆర్ఎస్ గాల్లో కొట్టుకుపోతుందని అన్నారు. భైంసాలో హనుమాన్ భక్తులు కేటీఆర్‌కు వ్యతిరేకంగా నిరసన చేస్తే వాళ్లను జైల్లో వేసే ప్రయత్నం చేస్తున్నారని, పోలీసులు చనిపోయారని కేసీఆర్ హేళన చేయడం బాధాకరమని అన్నారు.

# దేశం విడిచి వెళ్లాలంటే కోర్టు అనుమతి కోరే వ్యక్తి మనకు ముఖ్యమంత్రి

- కాకినాడలో వారాహి విజయభేరి సభ - కాకినాడ పార్లమెంటు స్థానానికి ఈ ఎన్నికలు చాలా కీలకమైనవన్న పవన్
- మీ భవిష్యత్ మీ చేతుల్లోనే ఉందని వెల్లడి - నాకే కాదు మీక్కూడా కోపం వస్తేనే వైసీపీ గద్దె దిగుతుందని స్పష్టీకరణ



**కాకినాడ (ప్రశ్న న్యూస్)** జనసేనాని పవన్ కళ్యాణ్ కాకినాడలో భారీ బహిరంగ సభకు నిర్వహించారు. ఈ వారాహి విజయభేరి సభలో ఆయన ప్రసంగిస్తూ, ఈ ఎన్నికలు కాకినాడ పార్లమెంటు స్థానానికి చాలా కీలకమైనవని అన్నారు. కాకినాడ మద్యానికి, గంజాయికి, బియ్యం స్మగ్లింగ్ కు, డీజిల్ అక్రమ రవాణాకు, అమ్మాయిలపై అఘాయిత్యాలకు, బ్లేడ్ బ్యాచ్ లకు అడ్డాగా మారిందని వివరించారు. 2014లో పార్టీ పెట్టినా పోటీ చేయలేదని, 2019లో రెండు చోట్ల ఓడిపోయినా నిలబడే ఉన్నానని, పార్టీని విజయవంతంగా ముందుకు నడిపించానని పేర్కొన్నారు. మన ముఖ్యమంత్రి దేశం దాటి వెళ్లాలంటే కోర్టుకు వెళ్లి అనుమతి తీసుకోవాలని, అలాంటి వ్యక్తి మన ముఖ్యమంత్రిగా ఉన్నాడని పవన్ కల్యాణ్ ఎద్దేవా చేశారు. మే 13న రాష్ట్రంలో పోలింగ్ జరగనుంది, మీ భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది ఈ ఎన్నికల్లో మీరు భవిష్యత్ కోసం ఓటేయండి రాష్ట్రాన్ని కాపాడండి అని పిలుపునిచ్చారు. ఉమ్మడి గోదావరి జిల్లాలో ఎక్కడికి వెళ్లినా ఎమ్మెల్యే ద్వారంపూడి పాదముద్రలు కనిపిస్తున్నాయని, ప్రతి చోటా గంజాయి మాఫియా మొదలుపెట్టాడని, ఈ ప్రాంతాన్ని అక్రమాలకు కేంద్రంగా మార్చాడని మండిపడ్డారు. మనం భగత్ సింగ్ ను ఆరాధిస్తాం, చే గువేరాను అభిమానిస్తాం అలాంటి మనం ఒక రౌడీ ఎమ్మెల్యేకు భయపడతామా? భయం వదిలేయండి ధైర్యంగా ముందుకు రండి అని పిలుపునిచ్చారు. మనకు క్షణక్షణానికి మారిపోయే వ్యక్తులు కాదు, సుస్థిరంగా నిలబడే వ్యక్తులు కావాలి ఊసరవెల్లి లాంటి చలమలశెట్టి సునీల్ వంటి వ్యక్తులను కాకినాడ పార్లమెంటులో గెలిపించకూడదన్నారు. గాంధీకి, భగత్ సింగ్ కు మాలలు వేసి, వైసీపీ గూండా ప్రభుత్వానికి ఓటు వేస్తాం అంటే మన సమాజాన్ని మనమే నాశనం చేసుకుంటున్నట్టు లెక్క అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. కాకినాడ నుంచి ద్వారంపూడి వంటి చెంచాగాళ్లను పంపించేద్దాం అని వ్యాఖ్యానించారు. "నా నేలను, నా దేశాన్ని కాపాడుకోవాలనేదే నా తపన. అందుకే నేను రాజకీయాల్లోకి వచ్చాను. రాజకీయాల్లోకి వచ్చి అందరితో పచ్చి బూతులు అనిపించుకోవాల్సిన అవసరం లేదు నాకు కానీ ప్రజల కోసం అన్నీ భరిస్తున్నాను. నేను ఓటు అడుగుతోంది నా కోసం కాదు, మీ భవిష్యత్ కోసం మీరు ఓటేయండి అని అడుగుతున్నాను. నేను ఏదో ఒక పదవి కోరుకునేవాడ్ని అయితే, ప్రధాని మోదీతో నాకున్న సాన్నిహిత్యాన్ని ఉపయోగించుకుని ఏదో ఒక పదవి తీసుకునేవాడ్ని. కానీ నేను పదవులు ముఖ్యమని భావించలేదు. ఎంతసేపూ కోపం నా ఒక్కడికే రావాలా? మీక్కూడా కోపం వస్తేనే సమాజంలో మార్పు వస్తుంది, వైసీపీ గద్దె దిగుతుంది. ఈసారి పరిస్థితి స్పష్టంగా ఉంది. వైసీపీ ప్రభుత్వం మళ్లీ రావడంలేదు, జగన్ మళ్లీ సీఎం కావడంలేదు. 30 వేల మంది ఆడపిల్లలు ఆంధ్రప్రదేశ్ నుంచి అదృశ్యమైతే ఈ ముఖ్యమంత్రి ఒక్క మాట కూడా మాట్లాడలేదు. నీకున్న చెంచాలంతా ద్వారంపూడి వంటివాళ్లయితే ఆడపిల్లల భద్రతపై బాధ్యత నీకెందుకుంటుంది? ఇప్పుడు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అంటున్నారు మన భూమి సరిహద్దు రాళ్లపై, మన పాస్ పుస్తకాలపై జగన్ ఫొటో ఉంటుంది. దేశం విడిచి వెళ్లాలంటే కోర్టు అనుమతి తీసుకునే నేరస్తుడు ఫొటో మన పాస్ పుస్తకాలపై, హద్దు రాళ్లపై ఉంటోంది. 30కి పైగా కేసులున్న అతడు మనకు ముఖ్యమంత్రి. ఇలాంటి వ్యక్తి ముఖ్యమంత్రి అయ్యాడంటే తప్పెవరిది? మనదే. ద్వారంపూడి వంటి వాళ్లకు ఎందుకు భయపడతారు? ఒక్క మహిళ తిరగబడితే చాలు ఎక్కడుంటారు ఇలాంటి వాళ్లు?" అంటూ పవన్ ధ్వజమెత్తారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588